ఈ పేపర్ కోసం www.visionandhra.in చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY






మంగళవారం 3 మార్చి 2026 | సంపుటి: 27 సంచిక: 298 | Tuesday 3 march 2026 | Vol.No 27 Issue No .298 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in


# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

- బయటపడుతున్న మోడీ దుర్మార్గ చర్యలు
- ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు
- మోడీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి
- వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్
- శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్





## రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

- అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం
- డిసిసి అధ్యక్షులు శిక్షణ శిబిరం ముగింపులో సిఎం రేవంత్

వికారాబాద్, మార్చి2 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో-అమెరికన్ ట్రేడ్ డీల్‌తో ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పార్టీ.. ప్రభుత్వం కలిసి మంచిగా పనిచేస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు. సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టాలని పార్టీ సీనియర్ నేత వీహెచ్ కోరగా.. అందుకు రాహుల్ సమ్మతి తెలిపారు. సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల పీఏసీ సభ్యులు పాల్గొన్నారు. రాహుల్

మిగతా 2లో..

## ప్రజలకు,గవర్నర్, సిఎం హోళీ శుభాకాంక్షలు



మిగతా 2లో..

## ఇజ్రాయిల్ ప్రధాని కార్యాలయంపై దాడి

- నెతన్యాహు కార్యాలయాన్ని ఢీకొన్న క్షిపణి
- ఇరాన్ సంచలన ప్రకటన



మిగతా 2లో..

## ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి

- ఒక్కొక్కరు మరో పదిమంది లీడర్లను తయారు చేయాలి
- మార్ష్ ఆర్ట్స్ రూపంలో క్లాస్ చెప్పిన రాహుల్ గాంధీ
- రాహుల్‌ను ప్రత్యేకంగా కలిసిన సీతక్క



వికారాబాద్,మార్చి2 : ఇగోల కంటే పార్టీ ముఖ్యమని స్పష్టం రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు.. మరో పదిమందిని తయారు చేయాలని, పని చేస్తున్న వారిని గుర్తించాలని రాహుల్ గాంధీ వెల్లడించారు. ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐసీసీ

మిగతా 2లో..

## రాజ్యసభకు మరో రెండురోజులే గడువు

- వికారాబాద్ సభలో రాజ్యసభ ప్రస్తావన
- సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక
- సంఘ్విని తమిళనాడు నుంచి పంపాలని సూచన



వికారాబాద్,మార్చి2 : రాజ్యసభ నామినేషన్లకు మరో రెండు రోజుల గడువే ఉంది, ఈ రెండు స్థానాలను బలం రీత్యా కాంగ్రెస్ గెలచుకునే అవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు అబ్యరథులను ఖరారు చేయలేదు. వికారాబాద్ వేదికగా జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో రాజ్యసభ సభ్యుల ఎంపికపై పార్టీ అగ్రనేతలు మధ్య సోమవారం కీలక చర్చ జరిగిందని సమాచారం. సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర నేతలను పార్టీ అగ్రనేతలు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయని బలమైన నేతలకు ఈ సీట్లు కేటాయించాలనే

మిగతా 2లో..

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

- తెలంగాణ వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు



మిగతా 2లో..

## దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

- క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత



హైదరాబాద్,మార్చి2 : ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి

మిగతా 2లో..



## మూసీపై బిఆర్ఎస్, బిజెపిల గోల

- గుజరాత్ వెళ్లి వివరాలు తెలుసుకోవాలి
- మండిపడ్డ మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్,మార్చి2 : హైదరాబాద్ నగరంలో మూసీ ప్రక్షాళన చేసి గోదావరి నీటిని తెచ్చి కలపాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే భాజపా, భారాసలు అడ్డుపడుతున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు. మూసీ ప్రక్షాళనతో నగరం

మిగతా 2లో..

## పశ్చిమాసియా ఘటనలతో ఉద్రిక్తత

- అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్



న్యూఢిల్లీ,మార్చి2 : ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సైనిక చర్య, ఇందుకు ప్రతిగా ఇరాన్ జరుపుతున్న దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణలు, డ్రోన్ దాడులపై విరుచుకుపడుతుండటం పరిస్థితిని మరింత తీవ్రం చేస్తోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్, బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్

మిగతా 2లో..

## బాన్సువాడ ఘటన దురదృష్టకరం

- హిందువులంతా ఐక్యంగా పోరాడాలి,
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు,
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



కామారెడ్డి,మార్చి2 : హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని

మిగతా 2లో..

## సూర్యాపేట జిల్లా మైనింగ్‌లో అక్రమాలు

- ఇ-వేలంలో భారీగా అక్రమాలు
- వెంటనే మైనింగ్ ప్రక్రియ ఆపాలి
- సిఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ




హైదరాబాద్,మార్చి2 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సూర్యాపేట జిల్లాలో మైనింగ్ ఈ-వేలంలో భారీ అక్రమాలు చోటు చేసుకున్నాయని స్వతంత్ర విచారణ చేసి టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 1,100 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్‌పై స్పష్టత లేకుండానే వేలం నిర్వహించారని ఆరోపించారు. కీలక సాంకేతిక వివరాల్లో లోపం, లాటిట్యూడ్, లాంగిట్యూడ్, డీజీపీఎస్ సర్వే వివరాలు వెల్లడించలేదని విమర్శించారు. జియోలాజికల్ నివేదికలు సైతం లేవని ఆరోపించారు. మినరల్ ఆక్షన్ రూల్స్-2015 ఉల్లంఘన జరిగిందని హైకోర్టు సూచనలు పట్టించుకోలేదన్నారు. పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్ల ప్రకటన,కంపెనీల ఎంపికపై అనుమానాలున్నాయని పేర్కొన్నారు. మైనింగ్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కేసులు ఎదుర్కొంటున్న డెక్కన్ సిమెంట్స్, ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్‌కు బ్లాకల కేటాయింపుపై సందేహాలున్నాయని తెలిపారు.టెండర్ రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అన్ని అనుమతుల

మిగతా 2లో..

## ప్రజాభిప్రాయం మేరకు నడుచుకోవాలి

- ప్రభుత్వ సేవల్లో లోపం రాకుండా చూడాలి
- బాణాసంచా ప్రమాదంపై శివకాశికి వెళ్లి స్టడీ
- అధికారులకు సిఎం చంద్రబాబు సూచన



అమరావతి,మార్చి2 :ప్రభుత్వ సేవలపై ప్రజలు సంపూర్ణంగా సంతృప్తి చెందాల్సిందేనని, అధికారులు ఆ మేరకు కృషి చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారుల తీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదని తేల్చిచెప్పారు. ఈ నెల నుంచి కనీసం 80 శాతం నుంచి 90 శాతం తగ్గకుండా పబ్లిక్ పర్సెప్సన్ ఉండాలని స్పష్టం చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనలో 'పబ్లిక్ పర్సెప్షన్' కు అధిక ప్రాధాన్యతని స్తున్నారు. సోమవారం ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్సన్‌పై క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ..'పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తుతున్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా.. ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలి. రాష్ట్రంలో వరుస ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలి, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలి. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై అధికారులు శివకాశీకి వెళ్లి అధ్యయనం చేసిరావాలన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, డిజిటల్

మిగతా 2లో..

## ప్రజలకు,గవర్నర్, సిఎం హోళీ శుభాకాంక్షలు

హైదరాబాద్,మార్చి2 : తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హోళీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి పండుగగా హోళీని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే పండుగ హోళీ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సహజ సిద్ధమైన రంగులు, సాంప్రదాయ పద్ధతులతో పండుగను జరుపుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల సమైక్యతను చాటే పండుగ హోళీని వేడుకగా జరుపుకోవాలని అన్నారు. అలాగ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కూడా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ ప్రజల్లో రంగులు నింపాలని కోరుకున్నారు.

## ఇజ్రాయిల్ ప్రధాని కార్యాలయంపై దాడి

టెహ్రాన్,మార్చి2 : మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేసింది. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయాన్ని తమ క్షిపణి విజయవంతగా ఢీకొట్టిందని ప్రకటించింది. దాడి జరిగినట్టు చెబుతున్న సమయంలో నెతన్యాహు తమ కార్యాలయంలో ఉన్నారా లేదా అనేది ఇంకా తెలియలేదు. 'క్రిమినల్ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు, ఎయిర్ ఫోర్స్ కమాండర్ కార్యాలయాన్ని ఖైబర్ షెకాన్ బాలిస్టిక్ క్షిపణి విజయవంతంగా ఢీకొట్టింది' అని ఆర్‌ఆర్‌జీసీ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఇరాన్ ప్రకటనను ఇజ్రాయెల్ ఇంకా ధ్రువీకరించలేదు. అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేని మరణించడంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై విరుచుకుపడింది. ఇరాన్ ఆదివారం జరిపిన క్షిపణి దాడుల్లో జెరూసలేం సమీపంలోని బీట్ షెమేష్‌లో 10 మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగుతాయని ఇరాన్ ప్రకటించింది. దీనిపై ఇజ్రాయెల్ అంతే వేగంగా స్పందించింది. ఇరాన్ ప్రతిదాడులకు దిగితే మునుపెన్నడూ ఎరుగని రీతిలో భయంకరమైన దాడులు చేస్తామని హెచ్చరించింది.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,మార్చి2 : మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల దృష్ట్యా.. తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు 24ళ7 కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఏవైనా ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. మధ్యప్రాచ్యం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్థరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ – 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు. దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.

### మూసీపై బిఆర్ఎస్, బిజెపిల గోల

మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సబర్మతి నది ప్రక్షాళనకు, మూసీ ప్రక్షాళనతో సంబంధం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అంటున్నారని, ఆయన మాటలన్నీ అవాస్తవాలని తమ పరిశీలనలో తేలిందన్నారు.గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సబర్మతి నదిని 22 కిలోమీటర్ల దూరం ప్రక్షాళన చేయడానికి గుజరాత్ ప్రభుత్వం పది వేలమందిని తరలించినట్లు అక్కడి అధికారులే స్వయంగా చెప్పారని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలతో కలసి ఆయన సబర్మతి రివర్ ఫ్రంట్‌ను సందర్శించారు. అలగే విజయ డెయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మదర్ డెయిరీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డిలతో కలిసి ఆనంద్ అమూల్ పాల కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబర్మతి నీటిని ప్రక్షాళన చేసి పంటలకు అందిస్తున్నారని తెలిపారు. సబర్మతికి నీళ్లు నర్మదా నది నుంచి వస్తుంటే మూసీకి గోదావరి నుంచి తేవాలనేది రాష్ట్రప్రభుత్వ సంకల్పమని వివరించారు. సబర్మతి ప్రక్షాళనకు 2004 నుంచి 2014 వరకు 10 వేల మందిని తరలించినట్లు గుజరాత్ అధికారులు చెప్పారని, కానీ ఎవరినీ తరలించలేదని రామచందర్‌రావు అబద్ధాలాడుతున్నారని శ్రీహరి మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన చేపట్టకుండా.. మురికికూపంలోనే బతుకుదామా అని ప్రశ్నించారు. రేవంత్‌మూసీ ప్రక్షాళన చేస్తే ఎప్పటికీ సీఎంగా ఉండిపోతారని భయపడి భాజపా, భారాస నేతలు వ్యతిరేకిస్తున్నారని చామల చెప్పారు. హరీశ్, రామచందర్‌రావు సబర్మతి ప్రక్షాళన జరిగిన తీరుచూసి మాట్లాడాలన్నారు. అలాగే గుజరాత్ తరహాలో తెలంగాణలో పాడి రంగాన్ని అభివృద్ధి చేస్తామని, రైతులకు ఆదాయం, మహిళలకు ఆర్థిక సాధికారత, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని శ్రీహరి తెలిపారు. మంత్రి తదితరులు ఆదివారం గుజరాత్‌లోని అమూల్ పాల ఉత్పత్తి ప్లాంటును సందర్శించారు.

### ప్రజాభిప్రాయం మేరకు నడుచుకోవాలి

సేవలు, సిబ్బంది పనితీరు బాగుంది. అవినీతికి తావులేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం ఇవ్వాలి. వాట్సప్ మనమిత్ర సేవలు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి, నూటికి నూరు శాతం వాట్సప్ సేవల వినియోగం జరగాలి. అన్ని శాఖల పనితీరు మెరుగుపరుచుకునేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని అన్నారు.

## ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి

అగ్రనేత వివరించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఐడియాలజీపై క్లాస్ చెప్పారు. నాయకులు తమ అహంకారాన్ని పక్కన పెట్టి పని చేయాలని రాహుల్ సూచించారు. పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందని.. ఇరాన్ వెనక చైనా, రష్యా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ పూర్తిగా సరెండర్ అయ్యారని.. ట్రంప్‌కు వ్యతిరేకంగా మోదీ పని చేయలేరని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు ముగియడంతో వికారాబాద్ నుంచి హెలికాప్టర్‌లో శంషాబాద్ వెళ్లారు. అక్కడి నుంచి ఏఐసీసీ అగ్రనేత ఢిల్లీకి బయలుదేరి వెళతారు. ఇదిలావుంటే లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వికారాబాద్ పర్యటన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మర్యాదపూర్వకంగా కలిశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లోని హరిత రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డీసీసీ అధ్యక్షుల 10 రోజుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆయనతో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు తెలిసింది.

# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్, వైఎస్ షర్మిల తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్.. ఎస్‌ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి అనంతగిరి హరితా రిసార్ట్స్‌కు బయలుదేరారు. అక్కడ జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొనన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. అంతకుముందు ఉదయం ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ వికారాబాద్ జిల్లాకు బయలుదేరారు. వికారాబాద్ ఎస్‌ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరు అయ్యారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రస్తుత రాజకీయ అంశాలు, పార్టీ బలోపేతం తదితర కీలక విషయాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులను ఖరారు చేసే అవకాశం ఉంది. రాజ్యసభ రేసులో అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, వీహెచ్, దొమ్మటి సాంబయ్య, బెల్లయ్య నాయక్, హజ్మతుల్లా హుస్సేన్ ఉన్నారు. వికారాబాద్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మంత్రి వివేక్ వెంకటస్వామి స్వాగతం పలికారు. హెలిప్యాడ్ దగ్గర బొకేతో స్వాగతం పలికిన మంత్రి వివేక్ రాహుల్ గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో సంపత్ కుమార్, షబ్బీర్ అలీ, సునీతారావులు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. సమావేశంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై రాహుల్ గాంధీ చర్చించినట్లు సమాచారం. రాహుల్ గాంధీతో పాటు కేసి వేణుగోపాల్ సమావేశంలో పాల్గొన్నారు.

### రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్ళు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన నేతగా సోనియా పేరు చిరస్తాయిగా ఉంటుందని అన్నారు. త్యాగాలు చేసిన కుటుంబం వారిదని అన్నారు.

## పశ్చిమాసియా ఘటనలతో ఉద్రిక్తత

ఖలీఫాకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ఫోను చేశారు. ఇరువురు నేతలతో సంభాషణల్లో సౌదీ అరేబియా, బహ్రెయిన్‌పై ఇరాన్ జరుపుతున్న దాడులను మోదీ ఖండించారు. రెండు దేశాల్లోని భారతీయుల భద్రతపై ఆరా తీశారు. కాగా, దీనికి ముందు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో మోదీ ఫోనులో మాట్లాడారు. ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేశారు. పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఘర్షణలను సాధ్యమైనంత త్వరగా ముగించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు.

ఆదివారం రాత్రి భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీకి కూడా మోదీ అధ్యక్షత వహించారు. పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల తలెత్తిన పరిణామాల, ఆయా దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై సమావేశంలో చర్చించారు. సంభాషణకు సంబంధించి ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా కీలక విషయాలను పంచుకున్నారు. యూఏఈ అధ్యక్షుడిని తన 'సోదరుడు' అని సంబోధిస్తూ, అక్కడ జరిగిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముఖ్యంగా యూఏఈలో నివసిస్తున్న భారతీయ సమాజం భద్రత పట్ల ఆ దేశం చూపుతున్న శ్రద్ధకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ అధ్యక్షతన న్యూఢిల్లీలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ అత్యవసరంగా భేటీ అయ్యింది.

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం తర్వాత పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడుల వల్ల ప్రపంచవ్యాప్తంగా తలెత్తే రాజకీయ మరియు ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన వ్యూహాత్మక నిర్ణయాలపై ఈ కమిటీ కసరత్తు చేసింది.ఈ ఉన్నత స్థాయి సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్. జైశంకర్ మరియు నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. దేశ భద్రతకు సంబంధించి అత్యున్నత నిర్ణయాలు తీసుకునే ఈ కమిటీ, ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ అనుసరించాల్సిన విదేశాంగ విధానం మరియు అంతర్జాతీయ వేదికలపై వినిపించాల్సిన స్వరంపై స్పష్టతనిచ్చింది. యుద్ధం వల్ల భారత ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని కనిష్ఠం చేసేలా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది.

## బాన్సువాడ ఘటన దురదృష్టకరం

వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పర్యటన పాకెట్ మనీ కోసమేనా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ రూ.10 వేలకోట్లు ఇవ్వ గలదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఒక్క తెలంగాణ నుంచే వెయ్యి కోట్లు గాంధీ కుంబానికి వెళ్తాయని ఆరోపించారు. కామారెడ్డి బాన్సువాడలో జరిగిన కలహాలలో జైలుకి పోయిన బాధితుల కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. ముఖ్యమంత్రి బలిసినోడిని వదిలి పెట్టి నిరుపేదల జోలికి పోతున్నారు. రాహుల్ గాంధీ చేస్తున్నది రాజకీయ పర్యటనా? లేక కలెక్షన్ల సమీక్షనా? అని రాష్ట్రం చూస్తుందని అన్నారు. హైదరాబాద్ లో ఫాతిమా కళాశాలను వదిలి పెట్టి ఖమ్మంలో కళాశాలలను కూల్చిన గొప్పతనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల జోలికి వస్తె అదే బోల్డోజర్లు తీసుకుని నీపైకి వస్తాం. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మనం తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్లనే మనం ఈ గోస పడుతున్నాం. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మనం ఆలోచించి ఓటు వేయాలి. కామారెడ్డిలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ దాడులు చేస్తే మేము సహించి ఊరుకోవడానికి బిఆర్ఎస్ నాయకులం కాదు. దేశంలో 20 రాష్ట్రాల్లో మేము అధికారంలో ఉన్నాం. అరాచకాలు, కూల్చివేతలు వెంటనే మానండి, ఇలాంటివి పునరావృతం అయితే మా ప్రణాళిక మేము సిద్ధం చేసుకుంటాం. గత 9 రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరి గుట్టల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం కొనసాగు వేశంలో పాల్గొని డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలకు దిశా నిర్దేశర చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఇక్కడికి వచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కా ర్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ రాహుల్ను ఉద్దేశిం చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

## సూర్యాపేట జిల్లా మైనింగ్‌లో అక్రమాలు

తర్వాతే పారదర్శకంగా కొత్త వేలం నిర్వహించాలని సూచించారు. గనుల శాఖ చేపట్టిన ఈ వేలం ప్రక్రియ పారదర్శకతకు విరుద్ధంగా సాగిందని ఆయన విమర్శించారు. టెండర్ నోటీసు జారీకి ముందే మినరల్ బ్లాక్‌లను ఖచ్చితంగా గుర్తించి పూర్తి వివరాలు వెల్లడించడం తప్పనిసరి అయినప్పటికీ, ఈ నిబంధనలు పాటించలేదని విమర్శించారు. ఈ అక్రమ టెండర్లపై మరింత ఆందోళన కలిగించే అంశాలను కూడా ఆయన లేఖలో ప్రస్తావించారు. న్యాయపరమైన విచారణలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ వేలాన్ని ముందుకు తీసుకెళ్లడం, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సూచనలను పట్టించుకోకపోవడం, చట్టపరమైన , పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్లను ప్రకటించడం వంటి అంశాలు తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. మైన్స్ అండ్ జియోలజీ శాఖ లీగల్ ఆఫీసర్ ఈ బ్లాక్‌ల సమాచారాన్ని గోప్యంగా పేర్కొంటూ ఫిర్యాదుదారునికి ఇవ్వడానికి నిరాకరించడం పారదర్శకతపై అనుమానాలు పెంచుతోందని అన్నారు.ప్రస్తుత వేలం ప్రక్రియకు సంబంధించిన అన్ని చర్యలను తక్షణమే నిలిపివేయాలని, టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర , పారదర్శక విచారణను నిర్ణీత కాలపరిమితి లో పూర్తి చేయాలని, అవసరమైన శాస్త్రీయ సర్వేలు, జియోలాజికల్ డేటా వెల్లడి, అటవీ అనుమతులు పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధంగా కొత్త టెండర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరారు. ఈ లేఖ ప్రతులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా పంపారు.

## దాడిలో గాయపడ్డ ఖమేని భార్య మృతి

**- ఇరాన్ అధికారిక వార్తా సంస్థ వెల్లడి**



టెహ్రాన్,మార్చి2 : అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ గత శనివారంనాడు తొలిసారి టెహ్రాన్‌పై జరిపిన దాడుల్లో తీవ్రంగా గాయపడిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ భార్య మన్సూరే ఖోజాస్తే సోమవారంనాడు మరణించినట్టు ఆదేశ అధికారిక వార్తా సంస్థ తెలిపింది. ఖమేనీ నివాసంపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటికే ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, మనుమరాలు మృతి చెందారు. ఖమేనీ మృతితో ఇప్పటికే ఉద్రిక్తతలు చోటుచేసుకోగా, మన్సూర్ ఖోజాస్తే కూడా మరణించడంతో టెహ్రాన్ నాయకత్వంపై ఒత్తిడి పెరిగి ఉద్రితకలు మరింత పెరిగే అవకాశాలున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.సామ్రాజ్యవాద శక్తుల దాడులను భీకరంగా తిప్పికొడతామని ఇప్పటకే ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. అమెరికా స్థావరాలే లక్ష్యంగా అమెరికా మిత్రదేశాలుగా ఉన్న గల్ఫ్ దేశాలపై ఇరాక్ వరుసదాడులు జరుపుతోంది. దీంతో తక్షణమే ఇరాన్ దాడులు ఆపాలంటూ 6 గల్ఫ్ దేశాలు సోమవారంనాడు ఒక సంయుక్త ప్రకటన చేశాయి. ఇరాన్ దాడులు ప్రాంతీయ భద్రతకు ముప్పుగా పరణమించనున్నట్టు తెలిపాయి. యుద్ధం పొరుగుదేశాలతో కాదని, తెలివి తెచ్చుకోవాలని యూఏఓ హెచ్చరించగా, దాడులు ఆపకపోతే ఎలా రక్షించుకోవాలో తమకు తెలుసునంటూ ఆ సంయుక్త ప్రకటన పేర్కొంది. ఇజ్రాయెల్ సైతం ఇరాన్‌తో పాటు లెబనాన్‌కు దాడులను విస్తరించింది. హిజ్బుల్లా ఉగ్రవాద సంస్థ ఇజ్రాయెల్ భూభాగంపై రాకెట్లు, డ్రోన్లతో దాడులకు పాల్పడటంతో ఇజ్రాయెల్ సైన్యం సైతం యుద్ధం దీర్ఘకాలం జరిగే అవకాశాలుంటాయని హెచ్చరించింది. సూయజ్ కాలువ గుండా జరిగే షిప్పింగ్‌ను కొన్ని కంపెనీలు ఇప్పటికే సస్పెండ్ చేశాయి. మధ్యప్రాచ్యంలోని పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లో యుద్ధం ఇరాక్ తరహాలోనే ముగింపు లేని యుద్ధం కావచ్చనే అభిప్రాయాలను అమెరికా రక్షణ కార్యదర్శి పీటె హెగ్సెత్ తోసిపుచ్చారు. ఇరాక్‌తో పోల్చవద్దని, ఇది ఎంతమాత్రం ముగింపలేని యుద్ధం కాదని, ఇరాన్ సైనిక శక్తిని ధ్వంసం చేసేందుకు చేపట్టిన నిర్ణయాత్మకమైన దాడి అని చెప్పారు.

## రాజ్యసభకు మరో రెండురోజులే గడువు

అంశంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఎంపీల రేసులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ వీ హన్మంతరావు, బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య పేర్లను ఈ సందర్భంగా వారు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించేలా పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ రాజ్యసభ సభ్యుల ఎంపికపై జరిగిన చర్చలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ న్యాయవాది, మాజీ ఎంపీ అభిషేక్ మను సింఘ్విని తమిళనాడు నుంచి రాజ్యసభకు పంపేందుకు తెలంగాణ నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. 2026, ఫిబ్రవరి 18వ తేదీన రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం విడుదల చేసింది. 10 రాష్టాల్లోని మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో ఈ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఆ జాబితాలో తెలంగాణ నుంచి 2 స్థానాలు ఖాళీ కానున్నాయి. బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పదవులు ముగియనున్నాయి. వీరి పదవి కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీల ఎన్నిక అనివార్యమైంది. ఃరాజ్యసభ ఎన్నికల నామినేషన్ల దాఖలు చేసే చివరి తేదీ: మార్చి 5 కావడంతో ఎంపిక త్వరగా చేయాలని ఒత్తిడి పెంచారు.

## వేయికోట్లు వసూలుకు వచ్చారా

### రాహుల్ రాకపై కెటిఆర్ ఎద్దేవా

హైదరాబాద్,మార్చి2: లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆసక్తికర పోస్టు చేశారు. గాంధీ కుటుంబానికి రూ.1000 కోట్లు ఇస్తానని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్ పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది.

ఎక్స్‌లో కేటీఆర్ ఏమన్నారంటే.. 'హలో రాహుల్‌గాంధీ.. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఏటీఎం అయిన తెలంగాణకు స్వాగతం' అంటూ వెల్‌కమ్ చెప్పారు. 'మీరిప్పుడు సీఎం దగ్గర రూ.1000 కోట్లు వసూలు చేసుకోవడానికి వచ్చారా..?' అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. 'పనిలోపనిగా మీరు 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 ఇతర వాగ్దానాల పురోగతిని సమీక్షించడంపై కూడా కొంచెం శ్రద్ధ పెట్టండి' అని సూచించారు.

# సంపాదకీయం

## అనిశ్చితిలో ఇరాన్ భవితవ్యం

అమెరికా యుద్ధ దాహానికి ప్రపంచం వణుకుతోంది. బడిత ఉన్నోడిదే బర్రె అన్నచందంగా అమెరికా తన ఆయుధాలతో ప్రపంచాన్ని బెదిరిస్తోంది. దారికి రాని వారిపై దాడికి తెగిస్తోంది. మొన్న వెనిజువెలా, ఇప్పుడు ఇరాన్ దేశాలు దెబ్బతిన్నాయి. ప్రపంచ దేశాల్లో అస్థిరతను సృష్టించడం, తమ దారికి తెచ్చుకోవడం అలవాటుగా చేసుకుంది. ఆయుధాలు లేదా, సుంకాలతో బెదరిస్తోంది. భారత్‌ను కూడా ఇదే తరహాలో ఇబ్బందులు పెడుతోంది. తాజా యుద్ధంతో భారత్ తన వ్యూహాలను మార్చుకోవాలి. స్వతహాగా ఆలోచన చేయాలి. గతంలో ఇరాక్‌ను ధ్వంసం చేసిన అమెరికా ఇప్పుడు ఇరాన్‌ను తుదముట్టిం చింది. రేపు ఎవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఇది నయా నియంతల కాలంగా మారింది. ఓ వైపు అమెరికా, మరోవైపు ఇజ్రాయిల్ కలసి ఆడుతున్న యుద్ధంలో ప్రపంచ దేశాలకు వణుకు పుట్టేలా ఉంది. అయితే ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా హమాస్, హిజ్బుల్ సంస్థలను ప్రోత్సహించి ఇజ్రాయిల్ పతనాన్ని కోరుకుంది. ఇరాన్‌ను అభివృద్ది చేసుకునే పనిని వదిలి ఇజ్రయిల్‌తో పంతం పెట్టుకుంది. అణు కార్యక్రమాలను విస్తరించుకుంది. అదే ఇప్పుడు ఖమేనీ పతనానికి దారితీసింది. దశాబ్దాల పాటు తిరుగులేని రీతిలో ఇరాన్‌ను శాసించిన అగ్ర నాయకుడు ఖమేనీ..ప్రత్యర్థి దాడిలో సులువుగా ప్రాణాలు కోల్పోవడం ఆశ్చర్యపరయడం లేదు. ఎందుకంటే కొన్ని నెలలుగా ఖమేనీ కదలికలపై దృష్టి పెట్టిన అమెరికా, ఇజ్రాయెల్ మట్టుపెట్ట గలిగాయి. ఆధునిక సాంకేతికతో ఖమేని ప్రాంతాన్ని గుర్తించి దాడి చేసారు. అమెరికా దాడులు దాదాపు ఖాయమని కొద్ది రోజులుగా స్పష్టమవుతున్నా ఆయనను సురక్షితంగా ఉంచడంలో అక్కడి అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యింది. అమెరికా అందించిన రహస్య సమాచారం ఆధారంగా ఇజ్రాయెల్.. శనివారం మెరుపు వేగంతో స్పందించి దాడికి దిగడంతో తప్పించుకోవడానికి ఖమేనీకి అవకాశం దక్కలేదు. తమ అణు కేంద్రాలను తొలుత లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ నిఘా వర్గాలు భావించాయి. కానీ తొలి దాడి నేరుగా ఖమేనీపైనే జరుగుతుందని ఊహిం చలేకపోయాయి. ఈ క్రమంలో ఇరాన్ భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ఇరాన్ తన ఛాందసవాద పంథాను వీడాలి. ఉగ్రవాదులను ప్రోత్సహించి, ఇతర దేశాలపై పురిగొల్పే విధానాల నుంచి తప్పుకోవాలి. ప్రజలంతా ఎవరికి తోచినట్లు వారు బతికేలా చేసుకోవాలి. పాకిస్తాన్ కూడా ఇలాగే ఉగ్రవాదులను ఎగదోస్తూ వచ్చింది. చివరకు సహనం నశించిన భారత్ ఆపరేషన్ సిందూర్‌తో దాడులు చేసింది. అయితే చావుతప్పి కన్ను లొట్టపోయి నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి మారింది. అఫ్గాన్తోక యుద్ధానికి దిగింది. ఇది దేశాన్ని అతలాకుతలం చేస్తుందన్న విషయం గుర్తించడం లేదు. ఇక ఇరాన్ కూడా ఛాందసవాద భావాలతో రగిలిపోతోంది. ఖమేనీ రాకతో ఇరాన్ మళ్లీ మతఛాందసవాదంలోకి నెట్టబడింది. అక్కడ ప్రజలు ఇటీవలే ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ప్రభుత్వ దాడుల్లో వేలాదిమంది హతం అయ్యారు. అంతర్గతంగా కూడా ఇరాన్ నాయకత్వం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో అమెరికా కూడా పాచిక వేసి ఖమేనీని మట్టు పెట్టింది. గత ఏడాది ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడికి సన్నద్ధమవుతున్న తరుణంలోనే.. ఖమేనీ ఎక్కడ దాగున్నారో తమకు తెలుసని, కావాలనుకుంటే ఆయనను చంపగలిగి ఉండేవారమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. నాటి నుంచి ఈ పటిష్ట నిఘా నెట్‌వర్క్‌ను అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏ కొనసాగించింది. గత ఏడాది 12 రోజుల యుద్ధం సమయంలోనే ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ దళం మధ్య కమ్యూనికేషన్ సాగుతున్న తీరు, అత్యవసర సమయాల్లో వారు చేపడుతున్న చర్యల గురించి మరింత ఎక్కువగా తెలుసుకుంది. ఆ సమాచారం ఆధారంగా తన నిఘా సామర్థ్యానికి సీఐఏ పదును పెట్టింది. తద్వారా.. ఖమేనీ కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించడం, తదుపరి అడుగుల గురించి మరింత కచ్చితత్వంతో అంచనాలు వేయగలిగే సత్తాను సాధించింది. ఖమేనీ కదలికలపై అత్యంత విశ్వసనీయ సమాచారాన్ని సీఐఏ.. ఇజ్రాయెల్‌తో పంచుకుంది. ఆ వెంటనే ఇంటెలిజెన్స్, సైనిక ప్రణాళికపై కసరత్తు మొదలైంది. ఖమేనీ భేటీ శనివారం సాయంత్రం ఉండొచ్చని తొలుత అమెరికా, ఇజ్రాయెల్ దళాలు భావించాయి. అయితే ఆ సమావేశం ఉదయమే జరుగుతున్నట్లు చివరి నిమిషంలో ఇజ్రాయెల్ నిఘా అధికారులకు సమాచారం అందింది. దీంతో శనివారం ఉదయమే టెహ్రాన్‌పై విరుచుకుపడాలని నిర్ణయించు కున్నారు. ఖమేనీపై దాడితో యుద్ధాన్ని ప్రారంభించాలని తీర్మానించుకున్నారు. పోరు మొదలయ్యాక ఆయన బంకర్‌లో తలదాచుకోవచ్చన్న భావనకు అమెరికా, ఇజ్రాయెల్‌లు వచ్చాయి. ఆ సమయంలో ఇరాన్ జాతీయ భద్రతా అధికారులు ఒక భవనంలో.. ఖమేనీ మరో భవనంలో ఉన్నారు. అయినా ఇరాన్ సుప్రీం నేత నిర్దిష్ట ప్రదేశాన్ని గుర్తించిన జెట్‌లు అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయి. ఖమేనీ ప్రాంగణం ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు నిర్ధారించాయి. దానిపై 30 బాంబులను ప్రయోగించి నట్లు తెలుస్తోంది. ఖమేనీపై దాడికి శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులను కూడా వాడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు భవిష్యత్ ఏంటన్నది ఇరాన్ ఆలోచించాలి. ఇరాక్ పతనమైనట్లే ఇరాన్ కూడా పతనమవుతుందా లేక లేచి నిలబడుతుందా అన్నది చూడాలి. ఆయుధ పోటీలో ఇప్పుడు ఈ యుద్ధం పరాకష్టగా చూడాలి. ఇరాన్ ప్రజలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోన తదుపరి నాయకత్వం చేయాలి. ప్రపంచ దేశాల్తో తనకుంటూ స్థానాన్ని పదిలం చేసుకోవాలి. ఎందుకంటే ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం ఇరాన్‌కు భారీ దెబ్బ! 37 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న ఆయన సేవలను కోల్పోవడంతో టెహ్రాన్ ప్రస్తుతం కొంత ఉక్కిరిబిక్కిరి అవుతుందనడంలో సందేహం లేదు. అయితే- ఖమేనీ కన్నుమూసినంత మాత్రాన.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశిస్తున్నట్లుగా ఇరాన్‌లో ఇప్పటికిప్పుడు అధికార మార్పిడి జరిగే అవకాశాలు మాత్రం లేవు! సుప్రీం లీడర్ లేకపోయినా పాలనా వ్యవహారాలు సజావుగా సాగేందుకు అవసరమైన వ్యవస్థ అందుబాటులో ఉండటం, కొత్త పాలకుడి నియామకానికి స్పష్టమైన మార్గనిర్దేశకాలు ఉండటమే అందుకు కారణం. ఖమేనీ మరణంతో ఇప్పటికే ఈ మండలి చేతుల్లోకి ఇరాన్ పాలనా బాధ్యతలు వెళ్లాయి. ఇందులో దేశాధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, న్యాయ వ్యవస్థ అధిపతి ఘొలామ్ హొసేన్ మొహ్సెనీ ఎజెహీలకు తోడు తృతీయ సభ్యుడిగా ఆయతుల్లా అలీ రెజా అరాఫీ ప్రస్తుతం ఎంపికయ్యారు. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం వచ్చింది. అప్పుడు సుప్రీం లీడర్‌గా ఆయతుల్లా రూహుల్లా ఖొమైనీ నియమితులయ్యారు. 1989లో ఆయన చనిపోయాక.. ఖమేనీకి ఆ పదవి దక్కింది. ఖమేనీ కుమారులలో ఒకరైన 56 ఏళ్ల ముజ్తబా ఖమేనీ ప్రస్తుతం దేశాధినేత అవుతారనే ప్రచారం జరుగుతోంది. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ ముజ్తబాకు లేదు. ఆయన్ను సుప్రీం లీడర్‌గా నియమిస్తే మతపెద్దల కమిటీపై దేశ ప్రజల్లో ఆగ్రహం పెరగొచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని కూడా పలువురు చెబుతున్నారు. ఇకపోతే తరిఉగుబాటు చేయాలన్న ట్రంప్ సూచనలను ఇరాన్ ప్రజలు అంగీకరించరు. కాబట్టి ప్రస్తుతం అమెరికాను విశ్వసించి ఇరాన్‌వాసులు తిరుగుబాటు చేసే అవకాశాలు లేనట్టే! కొత్త నాయకత్వం ఎవరికి దక్కినా ఇరాన్ పునర్నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగాలి.

# దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజా సమస్యలపై పోరాటం చేశారు

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. సోమవారం కలెక్టరేట్ లో శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, క్రీడలు యువజన శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ఏ ఓ భాను ప్రకాష్, డిపిఆర్ఓ సీతారాం, కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌లో జియో మేనేజర్ అసభ్యత..

## ఉద్యోగం కోసం వెళ్లిన మహిళతో అసభ్యకర ప్రవర్తన..

## కేసు నమోదు, ఉద్యోగం నుంచి తొలగింపు హామీ!




మహబూబ్‌నగర్, మార్చి 2: పట్టణంలోని మెట్టుగడ్డ జియో కార్యాలయ మేనేజర్ మధుకర్ రెడ్డి మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన స్థానికంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. బీసీ సంఘం నాయకులు కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా ప్రకటించేందుకు సిద్ధమవుతుంటే, యాజమాన్యం వెంటనే చర్యలు ప్రకటించింది. మహబూబ్‌నగర్ పట్టణంలోని మెట్టుగడ్డలో ఉన్న జియో కార్యాలయానికి ఓ మహిళ వెళ్లిన సందర్భంలో మేనేజర్ మధుకర్ రెడ్డి అసభ్యకరంగా ప్రవర్తించాడనే ఆరోపణలు బయటపడ్డాయి. ఈ సంఘటన తెలిసిన బీసీ సంఘం నాయకులు సోమవారం కార్యాలయాన్ని ముట్టడించారు. మధుకర్ రెడ్డిని విధుల నుంచి తొలగించాలని, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మధుకర్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్టు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయ్ కుమార్ పేర్కొన్నారు. బీసీ సంఘం నాయకులు కార్యాలయానికి చేరుకుని ధర్నా చేపట్టేందుకు సిద్ధమవుతుంటే, జియో యాజమాన్యం అధికారులు వెంటనే స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మధుకర్ రెడ్డిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీని స్వీకరించిన నాయకులు శాంతియుతంగా ధర్నాను విరమించారు. బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ, "మహిళలపై ఇలాంటి అసభ్యతలు సహించే విషయం కాదు, మధుకర్ రెడ్డి పై తగిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జియో కార్యాలయాలను ముట్టడించి, సంఘటన ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు . ఇది మాత్రమే కాకుండా, ఆయన కొన్ని సంవత్సరాలుగా కార్యాలయంలో పనిచేస్తున్న అమాయక ఉద్యోగులను నానా ఇబ్బందులు పెట్టి ఉద్యోగం నుంచి తొలగించాడనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి అని తెలిపారు. మధుకర్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు బీసీ, ాజ, ాు కి చెందిన ఉద్యోగులను భేదభావంతో వేధించి, ఉద్యోగాలు కోల్పోయేలా చేశాడని విమర్శించారు. ఇది కేవలం ఒక్క మహిళపై అసభ్యతకు మాత్రమే పరిమితం కాదు, దీర్ఘకాలిక సమస్య అని నాయకులు ఆరోపించారు. జియో సంస్థ ప్రతిస్పందన, భవిష్యత్ చర్యలు జియో కంపెనీ జిల్లా అధికారులు ఈ సంఘటనపై అధికారిక ప్రకటన విడుదల చేయకపోయినా, యాజమాన్యం హామీ ప్రకారం మధుకర్ రెడ్డి తొలగింపు ఖాయమని తెలుస్తోంది.

# బాధితులకు తక్షణ న్యాయం అందించాలి

## జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

## పోలీస్ ప్రజావాణి' కి 20 అర్జీలు

వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): జిల్లాలోని పలు బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, వారికి త్వరితగతిన న్యాయం చేయడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'పోలీస్ ప్రజావాణి' కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎస్పీ స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు మరియు సైబర్ నేరాలకు సంబంధించి మొత్తం 20కి పైగా అర్జీలు అందాయి. ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తక్షణమే పంపాలని ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరపాలని, బాధితులకు భరోసా కల్పించాలని సూచించారు. ఆర్థిక మోసాలకు గురైన వారు వెంటనే '1930' నంబర్‌కు కాల్ చేయాలని,



ప్రజావాణిలో అందిన సైబర్ ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పాత అర్జీలను వారం రోజుల్లోపు పరిష్కరించి, తీసుకున్న చర్యలపై బాధితులకు సమాచారం అందించాలని అధికారులకు కరాఖండీగా చెప్పారు. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాని వారు నేరుగా ప్రజావాణిలో నన్ను కలవవచ్చు. చట్టవ్యతిరేక పనులు చేసే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదు. మహిళల భద్రతకు, ఆస్తి తగాదాల పరిష్కారానికి మేము నిరంతరం కృషి చేస్తాం" అని ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ మడావి వెంకటేష్

బెల్లంపల్లి మార్చి 02 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం లోని తాటిగూడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్నిగ్రామ సర్పంచ్ మడావి వెంకటేష్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న సౌకర్యాలు, రికార్డులు పిల్లలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను స్వయంగా పరిశీలించిన సర్పంచ్, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయంపై అంగన్‌వాడీ టీచర్‌ను ప్రశ్నించి వివరాలుఅడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి హాజరవుతున్న పిల్లల సంఖ్య, వారి ఆరోగ్య పరిస్థితులపై కూడా విచారించారు.అదేవిధంగా కేంద్రం ఆవరణ పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. స్టాక్ రిజిస్టర్, హాజరు పట్టికలను తనిఖీ చేసి రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారని నిర్ధారించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "పిల్లలే దేశ భవిష్యత్తు. వారికి చిన్నతనం నుంచే పౌష్టికాహారం, నాణ్యమైన విద్య అందేలా చూడటం మనందరి బాధ్యత. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తాం'' అని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ మడావి వెంకటేష్‌తో పాటు స్కూల్ టీచర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ బొద్దుల రూప మరియు సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా యువజన , క్రీడల శాఖ, నిర్మల్

నిర్మల్ జిల్లా, మార్చి 02,(విజన్ ఆంధ్ర); తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలు (Sports Schools)లో 2026 2027 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతిలో ప్రవేశాల కోసం అర్హులైన బాలబాలికల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (SATG) ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ ప్రవేశాలు మండల స్థాయి, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలలో మూడు దశల్లో నిర్వహించబడతాయి. ప్రతిభావంతులైన చిన్నారులను చిన్న వయస్సులోనే గుర్తించి రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఛాంపియన్లుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం.

ముఖ్యమైన తేదీలు: ఆన్‌లైన్ నమోదు: 26-02-2026 నుండి 04-03-2026 వరకు

వెబ్‌సైట్: [https://tgss.telangana.gov.in](https://tgss.telangana.gov.in)

మండల స్థాయి ఎంపికలు: 13-03-2026 నుండి 17-03-2026 వరకు జిల్లా స్థాయి ఎంపికలు: 28-03-2026 నుండి 01-04-2026 వరకు రాష్ట్ర స్థాయి ఎంపికలు: 27-04-2026 నుండి 01-05-2026 వరకు కౌన్సెలింగ్: 13-05-2026 & 14-05-2026

పాఠశాలలో రిపోర్టింగ్: 12-06-2026 & 13-06-2026

అర్హత: 4వ తరగతిలో ప్రవేశం పొందేందుకు విద్యార్థి 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించి ఉండాలి.

నిర్వహించబడే పరీక్షలు (9 మోటార్ క్వాలిటీ టెస్టులు):

1. ఎత్తు (Height)
2. బరువు (Weight)
3. 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్ రన్
4. స్టాండింగ్ బ్రాడ్ జంప్
5. 6×10 మీటర్ల షటిల్ రన్
6. స్టాండింగ్ వెర్టికల్ జంప్
7. 1 కిలో ఫ్లెక్సిబిలిటీ టెస్ట్
8. మెడిసిన్ బాల్ పుట్
9. 800 మీటర్ల పరుగు

అవసరమైన పత్రాలు: ఆధార్ కార్డు (మూల ప్రతితో)
ప్రస్తుత పాఠశాల నుండి బోనాఫైడ్ సర్టిఫికేట్
జనన సర్టిఫికేట్
3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్
కమ్యూనిటీ సర్టిఫికేట్
5 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు

జిల్లా స్థాయి ఎంపికల్లో కనీసం 10 పాయింట్లు సాధించిన విద్యార్థులు మాత్రమే రాష్ట్ర స్థాయి ఎంపికలకు అర్హులు.

అర్హులైన బాలబాలికలు మరియు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమయానికి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, నిర్మల్ గారు తెలిపారు.

జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నిర్మల్ జిల్లా

# విద్యా కమిషన్ సభ్యులు ఉపాధ్యాయులపై చేసిన ప్రకటన దురదృష్టకరం

## ఆర్ యు పి పి టి ఎస్ జిల్లా అధ్యక్షులు రుద్ర సముద్రం రాములు.



నారాయణపేట, మార్చి 2 (విజన్ ఆంధ్ర)విద్యా వ్యవస్థ బలోపేతం ఉపాధ్యాయుల సంక్షేమంతోనే సాధ్యంనేటి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల వేతనాలపై ఇటీవల వస్తున్న వార్తలు విచారకరమని నారాయణపేట జిల్లా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా అధ్యక్షులు రుద్ర సముద్రం రాములు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ పురోగతికి ఉపాధ్యాయులే వెన్నెముక అని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. దేశ భవిష్యత్తును తరగతి గదుల్లో తీర్చిదిద్దే గురువుల పట్ల సానుకూల దృక్పథం ఉండాలని కోరారు. ు విద్యా రంగ అభివృద్ధికి ు కేవలం వేతనాల తగ్గింపు లేదా ఆర్థిక నియంత్రణ ద్వారా కాకుండా, కింది మార్గాల ద్వారా విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయవచ్చని,ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు, మౌలిక వసతుల కల్పన, ఆధునిక ప్రయోగశాలలు మరియు కనీస వసతులను (నీటి సౌకర్యం, మరుగుదొడ్లు) యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను బోధనేతర విధులనుండి మినహాయించి, వారు కేవలం విద్యార్థుల అభ్యసనపై మాత్రమే దృష్టి సారించేలా చూడాలని పేర్కొన్నారు. ు ఖాళీల భర్తీపాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయడం ద్వారా పని ఒత్తిడిని తగ్గించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. ు ఉపాధ్యాయుల గౌరవం – సమాజ బాధ్యత ఉపాధ్యాయులను ఆర్థిక కోణంలో కాకుండా, సమాజ నిర్మాతల్లా గౌరవించినప్పుడే ప్రతిభావంతులు ఈ వృత్తి వైపు ఆకర్షితులవుతారు. అలాంటిది విద్యా కమిషన్ సభ్యులు ఆకునూరి మురళి ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చే జీతాల విషయంలో అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తన మాటను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక ఉపాధ్యాయుడికి ఇచ్చే వేతనం ఖర్చు కాదు, అది దేశ భవిష్యత్తుపై చేసే పెట్టుబడిఉపాధ్యాయులు ఆర్థికంగా, సామాజికంగా నిశ్చింతగా ఉన్నప్పుడే వారు తమ పూర్తి సామర్థ్యాన్ని విద్యార్థుల కోసం వెచ్చిస్తారని తెలిపారు. పిఆర్సి కమిషన్ నివేదిక ఆధారంగా ఇచ్చేటటువంటి జీతభత్యాలు ఎవరికీ కూడా ఊరికే ఇవ్వరు పిఆర్సి కమిషన్ అన్ని గమనించిన తర్వాతనే జీతాలు ఎంత ఇచ్చే విషయం తెలుపుతుందని విషయాన్ని పరిగణలోకి తీసుకో కపోవడం శోచనీయమని డి ఎ లు, పిఆర్సి బకాయిలు ఉపాధ్యాయులకు, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు అందనే లేదు ఎందరో ఉపాధ్యాయులు రిటైర్మెంట్ ఐనప్పటికీ ఇంతవరకు వాళ్లకు డబ్బులు అందలేదు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకోకుండా ఎంతో బాధ్యతతో విద్యా వ్యవస్థ బలోపేతానికి ముఖ్యమంత్రి కమిషన్ ఏర్పాటు చేస్తే విద్యా వ్యవస్థ బలవంతం చేయుటకు ఉపాధ్యాయుల వేతనం తగ్గించాలని అనడం దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి ప్రకటన చేసి ఉండకపోవచ్చని అభిప్రాయపడ్డారు.

# మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్


ఖమ్మం అర్బన్ మార్చి 02 (విజన్ ఆంధ్ర) : పీడిత ప్రజల నాయకులు, పేదల పక్షపాతి స్వర్గీయ క్రీ. శే. పల్లా జాన్ రాములు కుమారుడు ప్రముఖ సమాజ సేవకులు, యువ నాయకులు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో "ఉచిత మెగా కంటి వైద్య శిబిరం" మరియు రక్తదాన శిబిరానికి భారీ స్పందన తో విజయవంతమైంది .ఖమ్మం ప్రముఖ మిషన్ హాస్పిటల్ ప్రాంగణం లో పల్లా కిరణ్ చే నిర్వహించబడిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరము మరియు రక్తదాన శిబిరం భారీగా విజయవంతమైంది. ఈ శిబిరానికి సుమారు 1000 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలు పాల్గొని, నిపుణులైన డాక్టర్ల తో వైద్యం చేయించుకున్నారు. వీరికి ఉచితంగా కంటికి సంబంధించిన మందులు మరియు కళ్ళజోళ్ళు పల్లా కిరణ్ ఉచితంగా అందజేశారు.పల్లా కిరణ్ పిలుపుతో పెద్దఎత్తున దాతలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం లో దాతలు ఇచ్చిన రక్త యూనిట్స్ ని సేకరించి, నిరుపేదలకు ఉపయోగపడే విధంగా గవర్నమెంట్ హాస్పిటల్ కి అందజేశారు. ఈ మెగా కంటి వైద్య శిబిరానికి వాసన్ ఐ కేర్ నుంచి నిపుణులైన వైద్యులు, సిబ్బంది వారి సేవలను అందించారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మెగా



వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాథ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ వసతిగృహాల సమస్యలపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలలను జిల్లా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలల్లో వైరల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు మరియు సంక్షేమ హాస్టళ్లను సంబంధిత శాఖాధికారులు తప్పనిసరిగా సందర్శించాలని సూచించారు. జిల్లా అధికారులు తమకు కేటాయించిన ప్రభుత్వ పాఠశాలలు, వెల్ఫేర్ హాస్టళ్లకు వెళ్లి విద్యార్థుల సమస్యలను తెలుసుకోవాలని, హాస్టళ్లలో ఉన్న వాతావరణాన్ని పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకోవడంతో పాటు, వారితో కలిసి మధ్యాహ్న భోజనం లేదా రాత్రి భోజనం చేయాలని సూచించారు. హాస్టళ్లలో పరిశుభ్రత, పారిశుధ్యం సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించాలని, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశుభ్రంగా, నాణ్యంగా ఉందో లేదో తనిఖీ చేయాలని ఆదేశించారు. భోజనం విద్యార్థులకు వడ్డించే ముందు సూపర్వైజర్ తప్పనిసరిగా రుచి చూసి నిర్ధారించాలనే నిబంధన అమలవుతోందో లేదో చూడాలని తెలిపారు.అధికారులు సందర్శనలో గుర్తించిన సమస్యలు, అవసరాలను ప్రభుత్వం అందించిన గూగుల్ ఫారమ్లో నమోదు చేసి వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్శన కార్యక్రమాన్ని ఈ నెల 5వ తేదీ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయంగా హోలీ వేడుకలు జరుపుకోవాలి

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 2 (విజన్ ఆంధ్ర ): హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు. పండుగ సంధర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనాలపై ఇష్టం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు, రంగు నీళ్లు చల్లడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. బైకులు, కార్లలో గుంపులుగా తిరుగుతూ పెద్ద శబ్దాలు చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువకులు వాహనాలు నడిపేటప్పుడు అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతా సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం అందించాలని సూచించారు. హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రాంతాలు, ప్రాజెక్టుల వద్ద స్నానాలు చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు మరియు పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు శాఖ తరపున హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణికి 21 ఫిర్యాదులు



నారాయణపేట మార్చి 2( విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణింధర్ రెడ్డి,అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి,సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్ లేకుండాచూడండి

ఊట్కూర్, మార్చి 2 ( విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి, సాదా బైనమాల దరఖాస్తులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఊట్కూర్ తాసిల్దార్ చింతా రవి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ లు జి పి ఓ లతో వివిధ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం జీవో 69 లో భూసేకరణ లో పెండింగ్ లో ఉన్న పనులు పరిష్కరించాలన్నారు. మైనర్ ఇరిగేషన్ పనులు జాప్యం లేకుండా చేపడుతూ ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తులు పెండింగ్ లేకుండాచూడాలన్నారు. భూ సేకరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తుల పరిశీలన క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలనిఆదేశించారు. గ్రామాల వారీగా జిపిఓలతో వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు వెంకటేష్,కృష్ణారెడ్డి, జిపిఓను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

## అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహిస్తే కఠిన చర్యలు శాంతిభద్రతల దృష్ట్యా జిల్లా ఎస్పీ సునిత రెడ్డి కీలక ఆదేశాలు



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : వనపర్తి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం తక్షణమే 30 పోలీస్ యాక్ట్ అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులు నేటి నుండి వచ్చే నెలాఖరు వరకు అమల్లో ఉంటాయని, ప్రజలు మరియు వివిధ సంఘాలు పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు లేదా గ్రూపులు బహిరంగ సభలు, ధర్నాలు, నిరసనలు చేపట్టాలనుకుంటే ముందుగా పోలీసుల నుండి రాతపూర్వక అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఎరోడ్లపై ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహించాలంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా డీఎస్పీ కార్యాలయం నుండి ముందస్తు అనుమతి పొందాలి. అనుమతి పొందిన తర్వాతే ధ్వని వర్ధకాలు నిర్ణీత పరిమితిలో వాడాలి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరి శాంతికి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకూడదు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టినా, అశాంతికి దారితీసేలా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదు. ప్రతి ఒక్కరూ జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలి" అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఘన నివాళులు



నివాళులు అర్పిస్తున్న డి.ఎస్.పి లింగయ్య

నారాయణపేట మార్చి 2 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం డీఎస్పీ నల్లపు లింగయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జయంతి కార్యక్రమాలలో భాగంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు సౌమ్య మనస్తత్వం గల నాయకుడిగా ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టనష్టాల్లో భాగస్వామ్యులై ప్రజానాయకునిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. స్పీకర్గా పనిచేసిన సమయంలో ఆయన నిజాయితీ, నిరాడంబరత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ్ భాస్కర్, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్ లాల్, ఎస్సైలు పురుషోత్తం, ఆర్ఎస్ఐ శ్వేత, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వద్దు..

## గడువులోగా పరిష్కారం చూపాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్




సిద్దిపేట 02 మార్చి : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండాపరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సంబంధిత అధికారులనుఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయసముదాయంలోని సమావేశమందిరంలో లోప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 165 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని గురుకులాలు మరియు హాస్టల్లో భోజనం, వసతి ఇతరత విషయాలను పర్యవేక్షణ చేయడానికి ఒక జిల్లా, మండల స్థాయి అధికారులననియమిస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు పాల్గొన్నారు



బంగారుపాళ్యం మార్చ్ 2 విజన్ ఆంధ్ర ప్రతినిధి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ప్రతి సోమవారం జరిగే గ్రీన్ వైన్స్ డే లో భాగంగా ఈరోజు బంగారుపాలెం తాసిల్దార్ షబ్బీర్ భాష ప్రజా దర్బార్ నిర్వహించారు మండలంలోని వివిధ సమస్యలపై రెవెన్యూ పరంగా వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించడం జరిగింది. ముఖ్యంగా ఇంటి పట్టాలు అలాగే పట్టాదారు పాస్ పుస్తకాలు సవరణలు ఎవరైనా మరణిస్తే హక్కుదారులైన భార్య లేదా వారి పిల్లలకు సంబంధిత ధ్రువీకరణ పత్రములు సమర్పిస్తే వెంటనే వారిపై మార్పు చేస్తామని మండలంలోని భూ సమస్యలపై వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఇంకను ఏమైనా భూ సమస్యల పైన వచ్చే అజ్జలను సంబంధిత విఆర్వోలతో పరిష్కరిస్తామని అలాగే మండలంలోని చౌక దుకాణ డీలర్లు సమయపాలన పాటించాలని వృద్ధులు వికలాంగులకు ఇంటి దగ్గరనే నిత్యవసర సరుకులు అందించాలని డీలర్లకు ఆదేశాలు ఇచ్చారు ఏమైనా భూ సమస్యలు ఉంటే ఇరువు వర్గాలను ఒప్పించి పరిష్కార దశగా మేము పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సర్వే

# పేట కలెక్టరేట్ లో ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



నారాయణపేట (ప్రతినిధి )మార్చ్ 2 (విజన్ ఆంధ్ర) : దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి శ్రీ పాద రావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు.దుద్దిళ్ల శ్రీపాద రావు 2 మార్చి 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ధన్వాడ గ్రామంలో జన్మించారనీ, స్వగ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి, మంథనిలో ఉన్నత విద్యను అభ్యసించారని, ఆ తర్వాత హైదరాబాద్ లో ఇంటర్మీడియట్, బి.ఎస్సి., ఆర్ట్స్ , లా విద్యలను అభ్యసించారనీ ఆయన తెలిపారు. కాగా విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాలలో శ్రీ పాద రావు చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన, ధన్వాడ గ్రామ సర్పంచ్గా పలు మార్లు సేవలందించారు. మంథని నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారనీ చెప్పారు. స్పీకర్ గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారని, సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు.గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు. 1999 ఏప్రిల్ 13 న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో దుర్మరణం చెందారని, ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డిఆర్డిఓ మొగులప్ప, కలెక్టరేట్ ఏ వో శ్రీధర్, డిపిఆర్ఓ రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డిపిఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని ప్రజల భద్రత అత్యంత ప్రాధాన్యత అన్న సీఎం రేవంత్ రెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చ్ 2: పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయా దేశాల్లో ఉ న్న తెలుగు వారంతా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా, క్షేమంగా ఉండాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆకాంక్షించారు. యుద్ధ వాతావరణం, పలు దేశాల విమానాశ్రయాలను మూసి వేసిన పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్, దుబాయ్ తదితర దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారు ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల దౌత్య కార్యాలయాలమార్గదర్శకాలనుపరిగణలోకితీసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఈ అత్యవసర పరిస్థితులపై ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని అధికా రులను ఆదేశించారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రత కోసం అవసరమైనఅన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారతీయుల రక్షణ,భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను, పరిస్థితు లను దౌత్య కార్యాలయాల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తూభారత్కు తరలించడానికిఅవసరమైనచర్యలుతీసుకోవాలనిముఖ్యమంత్రి గారు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జైశంకర్ గారిని విజ్ఞప్తి చేశారు.

# కామారెడ్డి జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మార్చి 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# వెహికల్ చెకింగ్ పేరుతో వాహనదారుడు పై విచక్షణ రహితంగా దాడి చేసిన కానిస్టేబుళ్ళు

## దళిత మహిళా అని చూడకుండా అసభ్య వ్యాఖ్యలతో దూషిస్తూ చేయి చేసుకున్నా ఖాకీలు నాకు తగిన న్యాయం చేయాలని సీఐ కి పిర్యాదు అందజేసిన బాధితులు



ఆత్మకూర్(ఎం) మార్చ్ 2(విజన్ ఆంధ్ర) మహబూబాద్ జిల్లా వీఎస్ లక్ష్మపురం కి చెందిన ధర్మారం శ్రీశైలం 26వ తేదీ రాత్రి సుమారు 11.30 రాత్రి 12 మధ్యలో తన కారులో హైదరాబాద్ వెళుతుండగా యాదాద్రి జిల్లా ఆత్మకూరు ఎం మండలం పరిధిలో వాహనాన్ని తనిఖీ అని ఆపిన ఆత్మకూర్ ఎం స్టేషన్ కి చెందిన కానిస్టేబుళ్ళు సుధాకర్ మరియు లింగ్య నాయక్ సైదా వాహనదారునికి డ్రంక్ డ్రైవర్ టెస్ట్ చేయగా అంతనికి బ్రీత్ ఎనలైజర్ 0 చూపించింది అని తెలిపిన బాధితుడు.పక్కనే ఉన్న మరో కానిస్టేబుల్ వాహనం పై ఉన్న నంబర్ ఈ చలాన్ చెక్ చేసి సుమారు 2600 రూ పెండింగ్ ఉన్నదని కట్టమని ఒత్తిడి చేయడంతో ఉదయం కడతాను నేను మా ఉరికి చావుకు వెళ్ళి వస్తున్న మా అమ్మతో కలసి అని తెలిపిన బాధితుడు ఆయినా వినకుండా ఒత్తిడిచేసి బూతులు తిడుతూ కొట్టుకుంటూ నా వృషణాలపై తన్నారని అది చూసిన మా అమ్మ కిందికి వచ్చి విడిచివేయాలని ప్రాధేయ పడిన వినని హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ మరియు కానిస్టేబుళ్ళు. దీనితో మా అమ్మ స్పృహ తప్పి పడిపోయిందని తెలిపిన బాధితుడు.నా పై దాడి చేసిన సుధాకర్ లింగ్యా నాయక్ సైదా సదరు కానిస్టేబుల్ ల పై అధికారులు చర్యలు తీసుకొని నాకు తగు న్యాయం చేయాలని సీఐ హనుమంత్ కి పిర్యాదు చేశారు.సీఐ హనుమంత్ మాట్లాడుతూ కానిస్టేబుళ్ళు సుధాకర్ లింగ్యా నాయక్ సైదా మరో కానిస్టేబుల్ పై చర్యలు తీసుకొని తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# మహిళలపై అసభ్యకరంగా వ్యవహరిస్తున్న జియో మేనేజర్ ను శిక్షించాలంటు ప్రజాసంఘాల ఆందోళన

- మహిళా ఫిర్యాదుతో కేసు నమోదు,
- ఉద్యోగం నుంచి తొలగిస్తామని జియో లీగల్ టీం హామీ!



మహబూబ్‌నగర్, మార్చి 2 (విజన్ ఆంధ్ర): మహిళలపై అసభ్యకరంగా వ్యవహరిస్తున్న జియో మేనేజర్ పై చర్యలు తీసుకుని ఉద్యోగం నుంచి బహిష్కరించాలని ప్రజా సంఘాల నాయకులు సోమవారం ఆందోళన చేపట్టారు. పట్టణంలోని మెట్టుగడ్డ జియో కార్యాలయ మేనేజర్ మధుకర్ రెడ్డి మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనపై గత నెలలో ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.కాని మేనేజర్ వ్యవహారంపై స్థానికంగా ప్రజా సంఘాల నాయకులను ఆగ్రహానికి పురిగోలిపింది.దీంతో బీసీ సంఘం నాయకులు కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా పూనుకున్నారు, విషయం తెలుసుకున్న జియో మేనేజర్ పై చర్యలు తీసుకుంటామని యాజమాన్యం ప్రకటించింది. మహబూబ్‌నగర్ పట్టణంలోని మెట్టుగడ్డలో ఉన్న జియో కార్యాలయానికి ఓ మహిళ వెళ్లిన సందర్భంలో మేనేజర్ మధుకర్ రెడ్డి అసభ్యకరంగా ప్రవర్తించాడని సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని,ఈ సంఘటనపై బీసీ సంఘం నాయకులు సోమవారం కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంఘం నాయకులు మైత్రి యాదయ్య మాట్లాడుతూ.మహిళలపై అసభ్యకరంగా వ్యవహరిస్తున్న జియో మేనేజర్ మధుకర్ రెడ్డిని విధుల నుంచి తొలగించాలని, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన రూరల్ ఎస్సై ఇప్పటికే మధుకర్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్టు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయ్ కుమార్ పేర్కొన్నారు. అనంతరం జియో యాజమాన్యం అధికారులు వెంటనే స్పందించారు. ఈ సందర్భంగా లీగల్ టీం అధ్యక్షులు మాట్లాడుతూ, మధుకర్ రెడ్డిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు.దీంతో నాయకులు ఆందోళనను విరమించారు. మహిళలపై ఇలాంటి అసభ్యకర ఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని, మధుకర్ రెడ్డి పై తగిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జియో కార్యాలయాలను ముట్టడించి ఆందోళనలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు . ఇవే కాకుండా, ఆయన కొన్ని సంవత్సరాలుగా కార్యాలయంలో పనిచేస్తున్న అమాయక ఉద్యోగులను నానా ఇబ్బందులుగా పెట్టి ఉద్యోగం నుంచి తొలగించాడనే ఫిర్యాదులు కూడా ఉన్నాయని అన్నారు. మధుకర్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా జియో కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు బీసీ, SC, ST కి చెందిన ఉద్యోగులను భేదభావంతో వేధించి, ఉద్యోగాలు కోల్పోయేలా చేశాడని విమర్శించారు. ఇది కేవలం ఒక్క మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన తీరు మాత్రమే కాదు, జియో కార్యాలయంలో దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయని నాయకులు ఆరోపించారు.

# హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి

**హోలీ పండుగ సందర్భంగా జిల్లావ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు.**
**లోతట్టు ప్రదేశాల్లో స్నానాల సమయంలో యువత జాగ్రత్తలు పాటించాలి**
**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట (ప్రతినిధి )మార్చ్ 2 (విజన్ ఆంధ్ర): నారాయణపేట జిల్లాలోని ప్రజలు హోలీ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో, సాంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని సూచించారు. హోలీ పండుగతో పాటు రంజాన్ మాసం కూడా కొనసాగుతున్నందున మతసామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవంతో పండుగలు నిర్వహించుకోవాలని తెలిపారు. మత పెద్దలతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అతివేగం, రష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రధాన చౌరస్తాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడంతో పాటు ముఖ్య ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి నిరంతర పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై లేదా బహిరంగ ప్రదేశాల్లో బలవంతంగా రంగులు, రంగు నీళ్లు చల్లకూడదని స్పష్టం చేశారు. బైకులు, కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని హెచ్చరించారు. హోలీ అనంతరం చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసే సమయంలో యువత తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే అక్కడ కూడా బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలంతా శాంతియుతంగా, భద్రంగా హోలీ పండుగను జరుపుకుని పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.

## ప్రజావాణి కి 113 దరఖాస్తులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 2(విజన్ ఆంధ్ర): ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ వీణ, జడ్పీ సీఈఓ చందర్ లతో కలసి అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్ , ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు. సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

# శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

**- శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 2(విజన్ ఆంధ్ర): దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన & క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు.దుద్దిళ్ల శ్రీపాద రావు 02 మార్చి 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ధన్వాడ గ్రామంలో జన్మించారు. స్వగ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి, మంథనిలో ఉన్నత విద్యను అభ్యసించారు. అనంతరం హైదరాబాద్ లో ఇంటర్మీడియట్, బి.ఎస్సి., ఆర్ట్స్ , లా విద్యలను అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు.తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన, ధన్వాడ గ్రామ సర్పంచ్‌గా పలు మార్లు సేవలందించారు. 1980లు మరియు 1990ల ప్రారంభంలో మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు.స్పీకర్ గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారు. సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు.1999 ఏప్రిల్ 13 న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో దుర్మరణం చెందారని, ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్పూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీఓ వీణ, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా అధికారులు, టీఎన్జీఓల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఘన నివాళులు



నారాయణపేట మార్చి 2 (విజన్ ఆంధ్ర): నారాయణపేట జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం డీఎస్పీ నల్లపు లింగయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జయంతి కార్యక్రమాలలో భాగంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు సౌమ్య మనస్తత్వం గల నాయకుడిగా ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టనష్టాల్లో భాగస్వామ్యులై ప్రజానాయకునిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. స్పీకర్‌గా పనిచేసిన సమయంలో ఆయన నిజాయితీ, నిరాడంబరత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయా యని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ్ భాస్కర్, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్ లాల్, ఎస్సైలు పురుషోత్తం, ఆర్ఎస్ఐ శ్వేత, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ సిబ్బంది, ఆర్మ్ రిజర్వ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అపోలో స్టోర్‌ను ప్రారంభించిన ఉపాసన కొణిదెల

**-తెలంగాణలో అపోలో ఫార్మసీ వెయ్యి స్టోర్ల మైలురాయి**



హైదరాబాద్, మార్చి 02 (విజన్ ఆంధ్ర) : భారత దేశంలో అతిపెద్ద ఫార్మసీ నెట్‌వర్క్ 'అపోలో ఫార్మసీ' తెలంగాణాలో తన 1,000 వ స్టోర్ మైలురాయిని చేరుకుందని అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని కొణిదెల తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను ఉపాసన కొణిదెల ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణలోని 33 జిల్లాల్లో అపోలో ఫార్మసీ తన కార్యకలాపాలను విస్తరించిందని తెలిపారు. రిటైల్, డిజిటల్, సప్లై చైన్ విభాగాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తోందన్నారు. ఈ నెట్‌వర్క్ ద్వారా 50 వేలకు పైగా నాణ్యమైన మందులు, ఇతర వెల్నెస్ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 25 లక్షల మంది 24/7 వినియోగదారులు ఉన్నారని తెలిపారు. ప్రాంతీయ నెట్‌వర్క్ సమగ్ర సరఫరా వ్యవస్థతో అపోలో ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లు అందిస్తోందని వివరించారు. రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అపోలో ఓమ్ని ఛానల్ ప్లాట్‌ఫారమ్ 'అపోలో 24/7' ద్వారా ప్రజలు తమ ఇంటి వద్దే సమగ్ర వైద్య సేవలను పొందవచ్చనని తెలిపారు. అపోలో వైద్యులతో టెలీ-కన్సల్టేషన్లు(వీడియో కాల్ ద్వారా సలహాలు), డయాగ్నస్టిక్ సేవలు, ప్రత్యేక ఇన్సూరెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# న్యూ లైఫ్ హాస్పిటల్‌లో ఉచిత డెలివరీ

**19వ డివిజన్ కార్పొరేటర్ డా. కేతవత్ స్వప్న సేవా కార్యక్రమం**



కొత్తగూడెం బ్యూరో మార్చి 03 (విజన్ ఆంధ్ర): ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమనే నమ్మకంతో 19వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ కేతవత్ స్వప్న మరో సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సోమవారం న్యూ లైఫ్ హాస్పిటల్‌లో చిట్టి రామవరం తండకు చెందిన భూక్య వెన్నెలకు పూర్తిగా ఉచితంగా సురక్షిత డెలివరీ చేయించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల సరైన వైద్యసేవలు పొందలేకపోతున్న గర్భిణీ స్త్రీలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, శిశువుల సురక్షిత జననం సమాజ అభివృద్ధికి అత్యంత కీలకమని డాక్టర్ కేతవత్ స్వప్న పేర్కొన్నారు. ప్రసూతి సమయంలో సరైన వైద్య పర్యవేక్షణ లేకపోతే తల్లి-శిశువులకు ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉన్నందున, ప్రతి గర్భిణీ స్త్రీ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా 19వ డివిజన్ పరిధిలోని అర్హులైన గర్భిణీ స్త్రీలకు ఉచిత డెలివరీ సేవలు అందించబడనున్నాయని స్పష్టం చేశారు. అవసరమైన వారు ముందస్తుగా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు, గిరిజన ప్రాంతాల మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం వైద్య సేవలను మరింత విస్తరించేందుకు కృషి కొనసాగుతుందని, తల్లి-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఆరోగ్యకరమైన తల్లి, ఆరోగ్యవంతమైన శిశువు ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## వెలుగుమట్ల భూధాన్ భూములపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..

ఖమ్మం, మార్చి 2 (విజన్ ఆంధ్ర ): వెలుగుమట్ల భూదాన్ భూములలో కూల్చివేతల కారణంగా ఇల్లు కోల్పోయిన పేదలకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉండనుంది.

మంత్రి తుమ్మల అధికారులకు కీలక ఆదేశాలు.

వెలుగుమట్ల భూదాన్ భూములలో ఇల్లు కోల్పోయిన పేదలకు ఈ నెల 15వ తేదీలోగా నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని, అంతేకాకుండా పేదల నుంచి డబ్బులు వసూలు చేసిన దళారుల నుంచి ఆ సొమ్మును రికవరీ చేసి బాధితులకు అప్పచెప్పే ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. బాధితులు ఎవరైనా డబ్బులిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని మంత్రి తుమ్మల తెలిపారు. వెలుగుమట్ల అంశాన్ని రాజకీయాలకు వాడుకుంటే పేద ప్రజలు నష్టపోతారని, ఇంటి స్థలం కోసం ఎవరికి డబ్బులు ఇచ్చినా బాధితులు నిర్భయంగా పోలీస్ అధికారులకు చెప్పాలని మంత్రి తుమ్మల బాధితులను కోరారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో లో భూములు కోల్పోయిన నిరుపేదలకు కచ్చితంగా,,, ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# ప్రకృతిసిద్ధ రంగులే పర్యావరణ హితం




ఖమ్మం మార్చి 2 (విజన్ ఆంధ్ర)ప్రకృతిసిద్ధమైన రంగులే పర్యావరణ హితమైనవని, హోలీ పండుగ సందర్భంగా విద్యార్థులు సహజమైన రంగులతో జరుపుకోవాలని సోమవారం నాడు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహమ్మద్ జాకిరుల్లా విద్యార్థులకు సూచించారు.బాటనీ- బయోటెక్నాలజి-ఎకోక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యశాలను నిర్వహించారు.రసాయనరంగులను వాడటం వలన చర్మ , ఎలర్జీలు వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. విద్యార్థులు సామాజిక బాధ్యతతో పాటు వ్యక్తిగత శ్రద్ధతో వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో డా.సిహెచ్ శ్రీనివాస్,డా.గుప్త,డా.ఓంకార్, ఇంద్రాణి,షహీన్,డా.భార్గవి వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్**
**విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలతో టెస్ట్ లు రాసి విద్యార్థులు ప్రాక్టీస్ చేయాలి**
**పదవ తరగతి విద్యార్థులకు భక్త రాందాస్ కళాక్షేత్రంలో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం బ్యూరో,మార్చ్ 2 (విజన్ ఆంధ్ర): ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జీవితంలో పదవ తరగతికి చాలా ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలని, మనం భయపడితే చదివింది కూడా మర్చిపోతామని, పరీక్షలకు మరో 2 వారాల గడువు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భయపడితే మనకు ఉన్న సమయాన్ని సరిగ్గా వాడుకోలేమన్నారు. మనం నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఫోకస్ తో ప్రిపేర్ ఐతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వీలైనంత వరకు గత సంవత్సరాలలో వచ్చిన ప్రశ్న పత్రాలకు సొంతంగా పరీక్ష రాసి పరీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎన్ని ప్రాక్టీస్ టెస్ట్ లు రాస్తే అంత మెరుగ్గా ఫైనల్ ఎగ్జామ్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు. ఒలంపిక్ క్రీడాకారులు ఎలాగైతే ప్రతి రోజూ ప్రాక్టీస్ చేస్తారో, అదే విధంగా మనం పాఠ్యాంశాల పునశ్చరణతో పాటు ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయాలన్నారు. విద్యార్థులు తాము ఏ సబ్జెక్టులో వీక్ ఉన్నామో తెలుసుకొని అధిగమించేందుకు కొంత అధిక సమయం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 6 నుంచి 7 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపట్ల కక్షపూరిత వైఖరి వీడాలి

**సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్**



ఊట్కూర్, మార్చి2( విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వానికి విద్యా కమిషన్ సమర్పించిన నివేదికలు ఉపాధ్యాయుల పట్ల కక్షపూరిత వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని దానిని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా కమిషన్ సిఫార్సులు ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేసేలా ఉన్నాయని విమర్శించారు. అధిక జీతాల పేరుతో విమర్శలు చేయడం,అడ్వాన్స్మెంట్ స్కీం లను రద్దు చేయాలని సూచించడం, పనితీరు ఆధారంగా ప్రమోషన్లు లేకుంటే ఉద్యోగం నుంచి తొలగింపు వంటి సిఫార్సులు చేయడం అన్యాయమన్నారు.ఇతర శాఖల ఉద్యోగులకు లేని కఠిన నిబంధనలు కేవలం ఉపాధ్యాయులకే విధించడం సరికాదని స్పష్టం చేశారు. విద్యార్థుల వ్యక్తిగత బేధాలను దృష్టిలో ఉంచుకొని బోధన సాగుతుందని కానీ ఫలితాల పేరుతో ఉపాధ్యాయులపై అధిక ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అకాడమిక్ క్యాలెండర్ కు విరుద్ధంగా పలు కార్యక్రమాలు అమలు చేయమని ఒత్తిడి పెంచుతున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న పిఆర్సి,డిఏలు,బిల్లులు విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా ఉపాధ్యాయుల జీతాలపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.విద్యా కమిషన్ చేసిన సిఫార్సులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి.మార్చి 2: ( విజన్ ఆంధ్ర)కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 250 మంది లబ్ధిదారులకు 2,50,29,000/– రెండు కోట్ల యాబై లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందచేసిన పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పెట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 250 మంది లబ్ధిదారులకు 2,50,29,000/– రెండు కోట్ల యాబై లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాజా మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ నార్నె శ్రీనివాసరావు , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పిఏసి ౹రాజ చైర్మన్ ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈ రోజు 250 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు,మహిళ సోదరీమణులు మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హోలీ పండుగను సురక్షితంగా జరుపుకోవాలి...

**ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు...**

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్..**

**డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి...**

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్...**




జగిత్యాల జిల్లా ప్రతినిధి, మార్చ్ 2 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా పోలీస్ శాఖ తరపున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని, అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. హోలీ వేడుకల సందర్భంగా జిల్లాలో విస్తృత స్థాయిలో పోలీస్ పెట్రోలింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. పండుగ సందర్భంగా ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం,అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం,గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో ఇతర మతాల వారిని గౌరవిస్తూ, మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, మార్చి –02 ( విజన్ ఆంధ్ర)ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారుకలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కొణిజెర్ల మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన అమర్లపూడి భాస్కర రావు సర్వే నెంబర్ 82, 83 లో తమ భూమి ఉందని, సర్వే నెంబర్ 81లో ఉన్న తమ భూమిని సబ్ స్టేషన్ కోసం కేటాయించగా హైకోర్టు కేసు పెండింగ్ ఉండటంతో ఆ స్థలం నుంచి మార్చడం జరిగిందని, ప్రస్తుతం మున్సిపాలిటీ వారు అదే స్థలంలో ఎటు వంటి సర్వేలు చేపట్టకూడదని హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ డంపింగ్ యార్డ్ కు కేటాయించారని, దీనిని సరిచేసి తమ పేరు మీద పట్టా పాస్ పుస్తకాల జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామం పెద్దతండకు చెందిన గిరిజనులు గత ప్రభుత్వం సర్వే నెంబర్ 663 నందు తమకు ఆరు ఎకరాల స్థలం కేటాయించిందని, అందులో నుంచి మా గ్రామస్తులకు బంజారా భవన్, సేవాలాల్ మందిరం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, నేలకొండపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం పందిళ్ళపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రియ అనంతసాగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 181 లో వ్యవసాయ భూమి ఉందని, సర్వే నెంబర్ 182 లో ఉన్న మరో ఎకరం భూమి కూడా తాము వారసత్వంగా సాగు చేసుకుంటున్నా మని, తమ పట్టా పాస్ పుస్తకంలో ఆ భూమి వివరాలు కూడా నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ అభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి..

**ఎన్నో ఏళ్ల సుదీర్ఘ సమస్యలకు పరిష్కార మార్గాలు..**

**అభివృద్ధికి ప్రజలు సహకరించాలి.**

**ఒకే రోజు రూ.9.37 కోట్ల పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే నాయిని**



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 2 ( విజన్ ఆంధ్ర ): రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజున 48, 49 డివిజన్ల పరిధిలో సుమారు రూ. 9.37 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ. 7.50 కోట్ల వ్యయంతో నిట్ నుంచి లోటస్ కాలనీ వరకు ఆర్ &బి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ రహదారి రెండు వైపులా సెంటర్ లైటింగ్ వ్యవస్థతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 48వ డివిజన్‌లో రూ. 50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ. 1.37 కోట్లతో లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుసూర్ పాషా,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కూడా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని, నియోజకవర్గ అభివృద్దే తమ ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. శంకుస్థాపనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న నిట్ రహదారి పనులు ప్రారంభం కావడంతో ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. అన్ని డివిజన్లలో అంతర్గత రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాజీపేట దర్గా పరిసర ప్రాంతాలు దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఇప్పుడు ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. దర్గా రైల్వే ట్రాక్ అవతల నివసించే ప్రజల గేట్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటూ ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికలు లేకపోయినా ప్రజా అభివృద్ధినే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే మాయమాటలను నమ్మకుండా, పనిచేసే వారిని గుర్తించి భవిష్యత్తులో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, సత్రాజ్ బేగం, మాజీ కార్పొరేటర్ అబూబకర్, సీనియర్ నాయకులు అమర్, కట్ట రఘుపాల్ రెడ్డి, మట్టెడా కుమార్, డివిజన్ అధ్యక్షులు సింగరపు రవి ప్రసాద్, మల్లారెడ్డి తదితరులు, అధికారులు పాల్గొన్నారు.

# బిజిలీ యోజన పథకాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం బ్యూరో, మార్చి 2(విజన్ ఆంధ్ర)పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, 99 రోజుల ప్రజాపాలన ప్రగతి పాలన కార్యాచరణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై సంపూర్ణ వివరాలను తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్ఈ వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇంటి పై కప్పుపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే ఇంటి యజమానులకు సబ్సిడీ ఇస్తున్నదని అన్నారు. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ ఖర్చు తగ్గడంతో ప్రయోజనం కలుగుతుందని, అవసరమైన వారు www.pmsuryaghar.gov.అఅ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఇంటిపై 1 కిలో వాట్ సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు 30 వేల రూపాయలు, 2 కిలో వాట్ ఏర్పాటుకు 60 వేల రూపాయలు, 3 కిలో వాట్ ఏర్పాటుకు 78 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందని, మిగిలిన నిధులు బ్యాంకు లోన్ ద్వారా సమకూర్చుకోవచ్చని అన్నారు. ఆసక్తి గల వారు ముందస్తుగానే తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అత్యంత కట్టుదిట్టంగా చేపడుతుందని, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికకార్యాచరణలో మున్సిపల్, పంచాయతీ శాఖలతో పాటు అన్ని శాఖలు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి అప్ డేట్ వివరాలు ఎప్పటికప్పుడు గూగుల్ షీట్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కబరస్తాన్ దారిని కొనసాగించాలి

**ఇటీవల సంబంధం లేని వ్యక్తులు అక్రమంగా గోడ కడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలి**

**మదీనా జామా మసీదు సభ్యుల డిమాండ్**

భూపాలపల్లి జిల్లా (గణపురం) 02 మార్చి (విజన్ ఆంధ్ర)భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ గ్రామ శివారులో ఉన్న కబరస్తాన్‌కు గతంలో ఉన్న దారిని యథావిధిగా కొనసాగించాలని మదీనా జామా మసీదు సభ్యులు డిమాండ్ చేశారు. మసీదులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చెల్పూర్ గ్రామ శివారు సర్వే నం. 886/2 లో వక్ఫ్ బోర్డు గెజిట్ ప్రకారం ఎకరం 1–25 గుంటల కబరస్తాన్ భూమి తమకు ఉందని తెలిపారు. తమ తాత, ముత్తాతల కాలం నుండి ఆ భూమిలో సమాధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆ కబరస్తాన్‌కు రైస్ మిల్లుకు వెళ్లే దారి నుండి సుమారు 10 మీటర్ల వెడల్పుతో దారి ఉందని వివరించారు. అయితే ఇటీవల భూమితో సంబంధం లేని కొందరు వ్యక్తులు అక్రమంగా కబరస్తాన్‌కు వెళ్లే దారిని మూసివేసి గోడ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. దీంతో తమ పెద్దల సమాధుల వద్దకు వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ కావటి రజిత రవీందర్, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి దారిని మూసివేసిన వారిపై చర్యలు తీసుకుని, పూర్వీకుల కాలం నుండి ఉన్న దారిని అలాగే కొనసాగించేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో మసీదు గ్రామ కమిటీ అధ్యక్షులు ఇమామ్, ఆయుబ్ ఖాన్, షఫీ, అక్బర్, అమ్జద్, ఖాదర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట (కలెక్టరేట్) మార్చి02: విజన్ ఆంధ్రదివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు. స్పీకర్ గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, ఆర్డీఓ వేణు మాధవరావు, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి , జడ్పీ సీఈఓ శిరీష,డిఎంహెచ్వో వెంకటరమణ,డిఎమ్ఓ నాగేశ్వర శర్మ, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ హోలీ వేడుకలు నిర్వహించిన మెక్‌డోవెల్స్ సోడా



హైదరాబాద్, మార్చి 02 (విజన్ ఆంధ్ర) : స్నేహితులకు ఎల్లప్పుడూ గుర్తుండిపోయే ఒక ఉన్నతమైన, మొట్ట మొదటి అనుభూతిని సృష్టించడమే ఒక బ్రాండ్‌గా హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా వారి ఆశయం అని డియాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్, కేటగిరీ హెడ్ ఆనందిత దత్తా అన్నారు. ఇందులో భాగంగానే స్నేహితులతో మొదటిసారిగా పొందిన అనుభూతుల ఆనందాన్ని ఎప్పుడు మర్చిపోకుండా హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా యారి మాయాజాలాన్ని వేడుకగా నిర్వహించినట్టు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హోలీ ఆన్ వీల్స్‌తో, హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా గత సంవత్సరం ప్రారంభించిన తమ 'ఫస్ట్స్ విత్ ఫ్రెండ్స్' సూత్రం ఆధారంగా, యారి జామ్ హోలీ ఆన్ వీల్స్ ఆ స్ఫూర్తిని కొత్త మార్గంలో జీవం పోస్తుందన్నారు. ఇది మరింత సమకాలీన దృక్పథంతో లోతుగా ఇమిడిపోయిన పండగకు కొత్త రూపం అన్నారు. సంస్కృతిలో భాగంగా ఉండటంతో పాటు తాము వేడుకను కేవలం సంప్రదాయంగానే కాకుండా దీనిని ఒక మైమరపింపజేసే, మరపురాని భాగస్వామ్య అనుభూతిగా సృష్టించాలని అనుకున్నామని అన్నారు. నటుడు, కమెడియన్ ఆదిత్య కులశ్రేష్ఠ(కుల్లూ), శాచీ, శాచీ ఇండియా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ కార్తిక్ స్మెటాచెక్, అనుజ్ గుప్తా, ఐశ్వర్య మోహన్‌రాజ్‌ను తాము చిన్నతనంలో హోలీ ఆడిన అనుభూతులు పంచుకున్నారు.

# 20 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో జిపి భవసం నిర్మాణం

**ప్లింత్ బీములతో పాటు పిల్లర్లు నిర్మాణం పూర్తి**

**బురాన్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న జిపి, మహిళా సంఘం భవన నిర్మాణాలు**

**కాంట్రాక్టర్ మహమ్మద్ యాసిన్ కుమారుడు మహమ్మద్ సజ్జద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 02 ( విజన్ ఆంధ్ర ) : గత బిఆర్ఎస్ పార్టీ పాలన కాలంలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన బురాన్ పల్లి గ్రామంలో జిపి, మహిళా సంఘం భవనాల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని కాంట్రాక్టర్ మహమ్మద్ సజ్జద్ తండ్రి మహమ్మద్ యాసిన్ తెలిపారు. 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల బురాన్ పల్లి గ్రామంలో మహమ్మద్ యాసిన్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. గత ప్రభుత్వం 500 జనాభా ఉంటే నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. గ్రామపంచాయతీకి కావలసిన జిపి బిల్డింగ్ మహిళా సంఘం బిల్డింగ్ నిర్మాణాలకు ఎన్ఆర్ఈజీఎస్ 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసింది. జిపి బిల్డింగ్ నిర్మించే క్రమంలో ప్రింత్ బీములతో పాటు పిల్లర్లు కూడా నిర్మాణం పూర్తి చేశామని ఆయన అన్నారు. జిపి బిల్డింగ్ తో పాటు మహిళా సంఘం భవనం నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ముందుగా జిపి బిల్డింగ్ నిర్మాణం పూర్తయిన వెంటనే మహిళా సంఘం భవనం నిర్మాణం పనులు చేపడుతామని ఆయన వెల్లడించారు. రెండు భవనాల నిర్మాణాలకు 30 మీటర్ల పొడవు 21 మీటర్ల వెడల్పు తో స్థలాన్ని ఎంపిక చేసుకుని నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

# కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ వల

**రూ.20 వేల లంచం డిమాండ్ రూ.15 వేలు స్వీకరిస్తుండగా గ్రామ పాలన అధికారి గణేష్ అరెస్టు**




కుత్బుల్లాపూర్, మార్చి 2 (విజన్ ఆంధ్ర): మెడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్‌లో గ్రామ పాలన అధికారి (వీఆర్వో) అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న జూనియర్ అసిస్టెంట్ జి. గణేష్ లంచం స్వీకరిస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన ఘటన స్థానికంగా సంచలనం రేపింది. ఏసీబీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ప్రాసెస్ చేసి జారీ చేయడానికి గణేష్ రూ. 20 వేల లంచం డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. బాధితుడు ఫిర్యాదు చేయడంతో సిటీ రేంజ్ × బృందం పక్కా ప్రణాళికతో ట్రాప్ ఏర్పాటు చేసింది. ఒప్పందం ప్రకారం ముందుగా రూ. 5 వేల రూపాయలను నగదుగా స్వీకరించిన గణేష్, మిగిలిన రూ. 15 వేల రూపాయలను సోమవారం కార్యాలయంలో తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి ట్రాప్ నగదు రూ. 15 వేల స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం నిర్వహించిన రసాయన పరీక్షల్లో కూడా సానుకూల ఫలితాలు వచ్చినట్లు వెల్లడించారు. విధి నిర్వహణలో అనుచితంగా, అక్రమ లాభం పొందేందుకు ప్రయత్నించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు అధికారులు పేర్కొన్నారు. నిందితుడిని అరెస్టు చేసి నాంపల్లిలోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచినట్లు అధికారులు స్పష్టం చేశారు. లంచం డిమాండ్ చేసిన ప్రభుత్వం తరపున ప్రజలకు సేవలు అందించే అధికారులపై వెంటనే స్పందించేందుకు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064 అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నంబర్ 9440446106, సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ ఘటనతో కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, ప్రజా సేవల్లో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం అవసరమనే అంశంపై మళ్లీ చర్చ ప్రారంభమైంది.

# టిబి రోగులకు అండగా కేర్ హాస్పిటల్స్ 'ప్రాజెక్ట్ ఓజాస్'



హైదరాబాద్, మార్చి 02 (విజన్ ఆంధ్ర) : దేశంలో టిబి(క్షయవ్యాధి) నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు కేర్ హాస్పిటల్స్, జగతి ఫౌండేషన్ కలిసి 'ప్రాజెక్ట్ ఓజాస్' అనే ప్రధాన సిఎస్ఆర్ కార్యక్రమాన్ని ప్రారంభినట్లు కేర్ హాస్పిటల్స్ సీఈఓ డా.పవన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో టిబి రోగులకు నిరంతర పోషకాహారం, మానసిక సహాయం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ ప్రధాన్ మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కు అనుసంధానంగా చేపట్టబడిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ హరిచందన దాసరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి టిబి రోగులకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన పోషకాహార కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా.జె.వెంకటి మెడికల్ సర్వీసెస్ చీఫ్ డా.నిఖిల్ మాథుర్, నాంపల్లిలోని కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.శశికాంత్ అగ్రార్, జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్ డా.చల్లా దేవి, జగతి ఫౌండేషన్ సీఈఓ దుర్గా కళ్యాణి, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డా.ఫైజాన్ అజీజ్, నాంపల్లిలోని కేర్ హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.ఆశిష్ మాథుర్ పాల్గొన్నారు. 'ప్రాజెక్ట్ ఓజాస్' ద్వారా రాబోయే ఆరు నెలల్లో దాదాపు 3 వేల టిబి రోగులకు సహాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

# లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఘన స్వాగతం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 02 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన లోక్ సభ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఘన స్వాగతం పలికారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల అనంతగిరిలోని హరిత రిసార్ట్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు పది రోజుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ అనంతపద్మనాభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య విరబూసిన పుష్పం మొక్కను అందజేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వికారాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ కరచాలనం చేశారు.

# 15వ డివిజన్‌లో పారిశుధ్య సమస్యలపై కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ పర్యటన




కొత్తగూడెం బ్యూరో మార్చి 02 (విజన్ ఆంధ్ర) 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ శానిటరీ ఇన్స్పెక్టర్ అహ్మద్ మరియు డివిజన్ ఇంచార్జి శ్రీకాంత్ తో కలిసి సోమవారం డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. ప్రాంతంలో ఉన్న పారిశుధ్య సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటిని ఎలాంటి చర్యల ద్వారా సమర్థవంతంగా పరిష్కరించవచ్చో చర్చించారు. కొన్ని సమస్యలు పంచాయతీ అధికారులతో కలిసి సమన్వయం చేసుకుని పరిష్కరించాల్సిన అవసరం ఉందని గుర్తించారు. సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అనంతరం డివిజన్‌లోని రెండు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. అక్కడ పిల్లలతో మరియు వారి తల్లులతో మాట్లాడి, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదుపాయాలు పిల్లల ఆరోగ్యం, పోషణ మరియు సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని వివరించారు. డివిజన్ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి కొనసాగుతుందని కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ తెలిపారు.

# శుభ గృహ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో ఉద్యోగ అవకాశాలు

## జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్బుస్ సుభాన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 02 (విజన్ ఆంధ్ర) : శుభ గృహ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్బుస్ సుభాన్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు మార్చ్ 05 గురువారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుభ గృహ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ లో సుమారు 30 కి పైగా ఉద్యోగాలు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మార్కెటింగ్ మేనేజర్ పోస్టులు హైదరాబాద్ లో ఉన్నాయని వీటికి నిరుద్యోగ యువకులు మాత్రమే అర్హులని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ, డిప్లొమా, బి-టెక్, ఎం.బి.ఏ, విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు హైదరాబాద్ లో ఉన్నాయని ఈ జాబ్ మేళా ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, మార్చ్ 2 (విజన్ ఆంధ్ర)మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 87వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ. మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహరించిన గొప్ప ప్రజానాయకుడని తెలిపారు. స్పీకర్ హోదాలో ఆయన చూపిన క్రమశిక్షణ, పారదర్శకత మరియు నైతిక విలువలు ప్రజాప్రతినిధులకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈతరం యువత ఆయన సేవాభావం, నాయకత్వ లక్షణాలు మరియు ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నాయకుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జెడ్పి సి ఈ వో గౌతమ్ రెడ్డి, డి.ఆర్.డి.వో రఘువరన్, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి కె. రాజ్ కుమార్, బి సి వెల్ఫేర్ అధికారి సునీత, డి.సి.వో మనోజ్ కుమార్, డి ఈ వో కె. రాము, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రవి కుమార్, డి.పి.ఆర్.వో పి. నరేష్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటను రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీ గా అభివృద్ధి చేస్తాం

## సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



సూర్యాపేట మార్చి 02:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట మున్సిపాలిటీని రాష్ట్రంలో ఉత్తమ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదిని వివిధ గ్రామాలలో గెలిచిన ఆర్యవైశ్య సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకు జరిగిన సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి మాట్లాడుతూ తనకు పట్టణంలోని 46వ వార్డులో అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలో 48 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 41 వేల ఓట్లు సాధించటం ఒక రికార్డు అని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేటను ఒక సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణను మరింత మెరుగ్గా చేస్తామని, ఎక్కడ సమస్యలు వున్నా పరిష్కరిస్తామని చెప్పారు. తమకు అండగా నిలుస్తున్న అన్ని వర్గాల ప్రజలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు ఇస్తామని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి, ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డికి, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు సన్మానం చేసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయాల్లో ముందుకు రావాలని అన్నారు. గ్రామాలలో ఆర్యవైశ్యుల జనాభా తగ్గిపోతుందని అందరూ పట్టణ ప్రాంతాలకు వలస పోతున్నారని అన్నారు. అయినప్పటికీ సూర్యాపేట జిల్లాలో ఆరు గ్రామపంచాయతీలలో సర్పంచులుగా ఆర్యవైశ్యులు గెలవడం హర్షనీయమని అన్నారు. సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా విజయం సాధించిన మొరిశెట్టి లక్షాదికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ చలపాటి శివకుమార్, అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, వెంకిపల్లి సర్పంచ్ ఇమ్మడి జయ కుమార్, టేకుమట్ల సర్పంచ్ గట్టు జ్యోతి శ్రీనివాస్, సిరిపురం సర్పంచ్ వెంపటి రామారావు,పస్తాల సర్పంచ్ బుక్కా శ్రీనివాస్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరూరు అశోక్, అదనపు ప్రదాన కార్యదర్శి నూనె నాగన్న, మాజి అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, కర్నాటి కిషన్, సవరాల సత్యనారాయణ, బొమ్మిడి లక్ష్మి నారాయణ, గోపారపు రాజు, కొత్త మల్లికార్జున్, బచ్చు పురుషోత్తం, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, మంచాల శ్రీనివాస్ గుప్త, యామా సంతోష్, శ్రీ రంగం రాము,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

## పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

### ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 62


జగిత్యాల జిల్లా ప్రతినిధి, మార్చ్ 2 (విజన్ ఆంధ్ర)ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ. పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం




62 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జెడ్పిసిఓ గౌతమ్ రెడ్డి, డి ఆర్ డి ఓ రఘువరన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 02 (విజన్ ఆంధ్ర) : అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్ఓ మంగీలాల్, డిఆర్డిపి శ్రీనివాస్ లు (85) అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో అధికంగా రెవెన్యూ, హౌసింగ్, భూమి సర్వే, రేషన్ కార్డులు, పెన్షన్లకు సంబంధించి అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ ప్రజావాణిలో పలు సమస్యలపై స్పందిస్తూ...గ్రామాల్లో డంపింగ్ యార్డ్, మంచినీటి సమస్యపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. డిఆర్ఓ మంగీలాల్ మాట్లాడుతూ.. రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలను పరిశీలించి పాసు పుస్తకాల్లో భూమికి సంబంధించి మార్పులు చేర్పులు ఉంటే సరిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు.

జిల్లాలో పెన్షన్లకు సంబంధించి వచ్చిన అర్జీలను అర్హత మేరకు మంజూరు చేయడం జరుగుతుందని డిఆర్డిఓ శ్రీనివాస్ తెలిపారు. ప్రజావాణిలో కలెక్టరేట్ ఏవో ఫర్హీన్ ఖాతూన్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం...



జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 2 (విజన్ ఆంధ్ర)ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఫిర్యాదులు, అర్జీలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైకోర్టు, సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి అర్జీలను కూడా ప్రాధాన్యంగా తీసుకుని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 43 వినతులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీరు త్రాగాలన్న,గాలి పీల్చాలన్న ఆరోగ్యవంతమైన జీవనం గడపాలన్న మడికొండ డంపింగ్ యాడ్ తరలింపే పరిష్కారం

# మడికొండ డంపింగ్ యార్డ్ తరలింపుకు రాజకీయాలకతీతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలందరూ ఐకమత్యంగా ఉద్యమించాలి

## డంపింగ్ యార్డ్ అడహక్ కమిటీ మడికొండ పిలుపు

హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 2 ( విజన్ ఆంధ్ర)డంపింగ్ యార్డ్ ను మడికొండ నుండి పూర్తిగా తరలిస్తేనే, ప్రజలు కనీస జీవనాన్ని కొనసాగించగలుగుతారని, స్వచ్ఛమైన గాలి నీ పీల్చగలుగుతారని, స్వచ్ఛమైన నీరు త్రాగగలుగుతారని , ఆరోగ్యవంతమైన జీవితం గడపగలుగుతారని, అందుకు ప్రజలందరూ రాజకీయాలకతీతంగా ఐకమత్యంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించాలనిడంపింగ్ యార్డ్ అడహక్ కమిటీ మడికొండ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ తరలింపు ఉద్యమం అడ హక్ కమిటీ మడికొండ సభ్యుడు పి.వెంకట్ రావు మాట్లాడుతూ మడికొండలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేటప్పుడు దాని చుట్టూ ఎత్తైన ప్రహరీ గోడ నిర్మించి ఏరోజు చెత్తను ఆరోజే రీసైకిలింగ్ చేసి చెత్త నుండి ఎరువు మరియు విద్యుత్ ఉత్పత్తి చేస్తామని దీనివల్ల మడికొండ తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది ఉండదని అప్పటి ప్రభుత్వం చెప్పడం జరిగిందని కానీ నేటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలుపుతూ,



గ్రేట్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారు మడికొండలో గత 15 సంవత్సరాల నుండి డంపింగ్ యార్డ్ కు ప్రతిరోజు గ్రేటర్ వరంగల్ నగరంలోని 66 డివిజన్లో నుండి 400 టన్నులకు పైగా తడి పొడి చెత్త చెదారం ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రి నుండి వాడి పారేసిన మందులు పరికరాల వ్యర్థాలు పరిశ్రమల వ్యర్థాలు ప్రసవించి మరణించిన పిల్లల మృతదేహాలు సర్జరీ చేసిన మానవ శరీర అవయవాలు జంతు కళేబరాలు చికెన్ మటన్ చేపల షాపుల వ్యర్థాలు వ్యాపార సముదాయాల నుండి వచ్చే వివిధ రకాల ప్లాస్టిక్ కవర్లు మొదలైన పర్యావరణ వినాశకరమైన విషతుల్యమైన నానా జాతి చెత్తను తరలిస్తున్నందున గుట్టలు గుట్టలుగా చెత్త అంతా పొగై మడికొండ తో పాటు డంపింగ్ యార్డ్ కు చుట్టుపక్కల ఉన్న 16 గ్రామాలలో ఉన్నటువంటి ఇండ్ల కంటే డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన చెత్తాచెదారం వ్యర్థాలకుప్పలు ఎక్కువగా ఉన్నాయి అన్నారు. చెత్తను తగలబెట్టడం చల్లార్చుటకు నీళ్లు పోయడం వలన మరియు వర్షకాలంలో ఆ వ్యర్థాల నుండి నీళ్లు చెరువులలోకి, కుంటలలోకి కాలువలై పారడం వలన భూగర్భ జలాల కాలుష్యం, మరియు డంపింగ్ యార్డ్ వ్యర్థాల నుండి వెలువడే పొగతో వాయు కాలుష్యం జరిగి,వాయు జల కాలుష్యం వలన ప్రజలు చిన్నా పెద్దా తేడా లే కుండా అను నిత్యం జలుబు,దగ్గు,విషజ్వరాలు,డెంగ్యూ,చికెన్ గున్యా,శ్వాశకోశ,చర్మ వ్యాధులకు గురవుతున్నారని,కొంత మంది అనారోగ్యం తో చనిపోతున్నారని,పిల్లలు అనారోగ్యానికి గురై సరిగ్గా చదవలేక పోతున్నారని,ఉద్యోగస్తులు సరిగ్గా పనిచేయలేకపోతున్నారని, పిల్లలు, స్త్రీలు, వృద్ధులే కాకుండా సబ్బండ వర్గాలలు సతమతమవుతున్నాయనారు. చేపలు పక్షులు,నోరులేని జీవాలు, చనిపోతున్నాయని తెలిపారు. అదే విధంగా డంపింగ్ యార్డు నుండి ప్రతిరోజూ వెలువడే దట్టమైన పొగ రాత్రి నుండి తెల్లవారుజాము వరకు మడికొండ ప్రధాన రహదారి నీ కమ్మేయడం వలన సరిగ్గా కనిపించక పోవడం తో ఆక్సిడెంట్స్ జరిగి ఎంతో మంది చనిపోతున్నారని తెలిపారు. మడికొండ డంపింగ్ యార్డ్ తరలింపే తమ సమస్యల అన్నింటికి పరిష్కారమని తెలుపుతూ ఆదిశగా చర్యలు చేపట్టాలని గతం లో ప్రజా ప్రతినిధులకు,ప్రభుత్వ అధికారులకు,ఎన్నో వినతి పత్రాలు డంపింగ్ యార్డ్ అడహక్ కమిటీ తరపున ఇవ్వగా వారు హామీ లు ఇస్తున్నారు తప్ప పనులు కావడం లేదు అని తెలిపినారు. కాగా ఇదే విషయమై సోమవారం హన్మకొండ కలెక్టరేట్ లో జరిగినా గ్రీవెన్స్ లో మద్దెల ఎర్రగట్టు స్వామి ఆధ్వర్యం లో కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందచేసి , తమ సమస్యలు పరిష్కరించాలని కోరినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణమూర్తి,టి.కరుణాకర్ రెడ్డి,పెద్ది సత్యనారాయణ, టి.రాజు, డి.విజయ్,తక్కలపెల్లి నిఖిల్ రావు,బిళ్ళ రవీందర్,డి.సాంబ రాజు,కొలిపాక ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టూ టౌన్ సీఐ డి ప్రతాప్ ను కలిసిన కార్పొరేటర్ సుధాకర్ రాజు శాంతిభద్రతలపై చర్చ



కొత్తగూడెం బ్యూరో మార్చి 03 (విజన్ ఆంధ్ర)ఇటీవల జరిగిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో విజయం సాధించిన 14వ డివిజన్ కార్పొరేటర్ సుధాకర్ రాజు టూ టౌన్ సీఐ డీ. ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌లో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, ప్రజల భద్రత అంశాలపై విస్తృతంగా చర్చించారు. టూ టౌన్ సీఐ మాట్లాడుతూ ఇటీవల కొన్ని ప్రాంతాల్లో చోటుచేసుకున్న చిన్నపాటి దొంగతనాలు, రాత్రివేళ అనుమానాస్పద సంచారాలు వంటి అంశాల నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రధాన రహదారులు, కాలనీలు, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, దేవాలయాల పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలు, గొడవలు, ప్రమాదాలు వంటి సంఘటనలను ముందుగానే నిరోధించవచ్చని, ఏదైనా ఘటన జరిగిన సందర్భంలో నిందితులను సులభంగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఆధారాలు లభిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు కేవలం పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాకుండా, వ్యాపార సంస్థలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు, కాలనీ వాసులు కూడా భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్ల వద్ద, దుకాణాల వద్ద కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా సమాజ భద్రతకు తోడ్పడాలని కోరారు. ప్రజల సహకారం ఉంటే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని, పోలీసు–ప్రజల సమన్వయం ద్వారా డివిజన్‌ను సురక్షిత ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డివిజన్‌లో భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడానికి త్వరలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రజల భద్రతే ముఖ్యమని, శాంతి భద్రతల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని కార్పొరేటర్ సుధాకర్ రాజు పిలుపునిచ్చారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయంలో దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా



కొత్తగూడెం బ్యూరో మార్చి 03(విజన్ ఆంధ్ర)సింగరేణి ప్రధాన కార్యాలయంలోని హెచ్ఆర్‌డీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ కీర్తిశేషులు దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ హాజరయ్యారు. ముందుగా దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటానికి ముఖ్య అతిథి ఎల్.వి. సూర్యనారాయణతో పాటు యూనియన్ నాయకులు, శాఖాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పూలమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా సేవలందించిన దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని సింగరేణి కార్పొరేట్ కార్యాలయంలో మాత్రమే కాకుండా సంస్థ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. సాధారణ కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు విజయం సాధించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా సేవలందించిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ప్రజల మధ్యే ఉండి వారి సమస్యలు తెలుసుకుని అభివృద్ధి పథంలో నడిపించిన నిబద్ధత గల నాయకుడిగా, విలువల రాజకీయాలకు నిదర్శనంగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టీయూసీ) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎస్. వెంకటాచారి, జిఎం (సిపిపి) ఏ. మనోహర్, జిఎం (పర్సనల్) ఐఆర్ & పిఎం కవితా నాయుడు, డిజిఎం (పర్సనల్) కేసా నారాయణ రావు, బి. శివ కేశవ రావు, అలాగే కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సహజసిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు జరుపుకోవాలి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### హోలీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులను కలిగించకుండా జరుపుకోవాలి

### బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు

### ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



కొత్తగూడెం బ్యూరో మార్చి 03 (విజన్ ఆంధ్ర)హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుభాకాంక్షలు తెలిపుతూ హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా,పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. హోలీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని,హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం,నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు. ప్రార్థనా మందిరాలు,ప్రజా ప్రదేశాలు,రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రధాన కూడళ్లలో మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని,చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో,సురక్షితంగా హోలీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# పోలీస్‌స్టేషన్లకు టెన్త్ ప్రశ్నపత్రాలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 2, ఈ నెల 14వ తేదీ నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానుండగా, వాటికి సంబంధించిన ప్రశ్నపత్రాలు జిల్లాకేంద్రానికి చేరుకున్నాయి. ఆదివారం పేపర్ -1 రాగా , సోమవారం కలెక్టరేట్ నుండి పేపర్-1 ప్రశ్న పత్రాలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లకు వాటిని పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. జిల్లాలో 20 మండలాలు,4 మున్సిపాల్టీలో పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. కాగా 4 రూట్ల ద్వారా ఆయా ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లకు పరీక్షా పేపర్లను పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు. నాగర్ కర్నూల్ డీఈవో ఏ. రమేష్ కుమార్ పర్యవేక్షణలో ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టమెంట్, రూట్ అధికారుల ద్వారా పరీక్షా పత్రాలను ఆయా పోలీస్ స్టేషన్లకు పంపించారు. జిల్లాలో 60పరీక్షా కేంద్రాల్లో మొత్తంగా 10,658మంది టెన్త్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నగర్ కర్నూల్ ఎంఈఓ కురుమయ్య, ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య ఎ కృష్ణారెడ్డి, మండల విద్యాధికారులు తదితరులు ఉన్నారు.

# గడువులోగా పరిష్కారం నిర్లక్ష్యానికి చోటు లేదు

### ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుకు సమర్థవంతమైన పరిష్కారం

### జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో మార్చి 03 (విజన్ ఆంధ్ర) ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనలతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని ముఖ్య దరఖాస్తులుభద్రాచలానికి చెందిన శేషగిరిరావు తన సదరం సర్టిఫికెట్‌లో శాతం తగ్గింపుపై పునఃపరిశీలన కోరగా, తగు చర్యల నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ) అధికారులకు ఎండార్స్ చేశారు. అశ్వారావుపేట మండలానికి చెందిన ఊకే అరుణకుమారి పోడు భూమికి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరగా, క్రాప్ లోన్ మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం హమాలి కాలనీకి చెందిన మూడ్ శ్రీనివాస్ జీవనోపాధి కల్పించాలని వినతి సమర్పించగా, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారులకు తగు చర్యల కోసం ఎండార్స్ చేశారు. చర్ల మండలానికి చెందిన తడికల నాగరాజు కళ్యాణ లక్ష్మి పథకం కింద దరఖాస్తు పునఃపరిశీలించాలని కోరగా, భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు. భద్రాచలం జగదీష్ కాలనీకి చెందిన పుప్పాల రమేష్ దివ్యాంగుల స్కూటీ మంజూరు చేయాలని కోరగా, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి డాక్టర్ ఏ. అప్పయ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 2 (విజన్ ఆంధ్ర)వైద్యాధికారులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి అని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య అన్నారు. హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య ఈరోజు కొండపర్తి మరియు అయినవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అవుట్ పేషంట్ ఇన్ పేషంట్ మందుల పంపిణీ మరియు ఇతర రికార్డులను పరిశీలించారు. మార్చి 31 లోగా ఎన్సీడీ స్క్రీనింగ్ పూర్తి చేయాలని అన్నారు. తనిఖీలో రెండు పీహెచ్సీలలో కూడా టి డి, యాంటీ రేబిస్ వ్యాక్సిన్ మరియు ఆంటీ స్నేక్ వీనం తగినంత మోతాదు అందుబాటులో ఉండడం గమనించడం జరిగింది అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 డేస్ హెల్త్ మిషన్లో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ,తేదీల షెడ్యూల్ ప్రకారం ప్రజలను స్క్రీనింగ్ క్యాంపులకు ప్రోత్సహించడం అలాగే తగిన పరీక్ష లు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే హెచ్ పి వి వ్యాక్సిన్ వచ్చిన తర్వాత 14 సంవత్సరముల బాలికలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఐనవోలు పీహెచ్సీలో 24/7 మాతా శిశు సేవలు అందించాలని, ఆసుపత్రులకు వచ్చిన పేషంట్స్ తో మర్యాదగా ప్రవర్తించాలని,, వారికి మెరుగైన సేవలు అందించాలని, అధికారులు మరియు సిబ్బంది సమయపాలన పాటించాలని, లేనట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఆయనతోపాటు ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్ వైద్యాధికారి డాక్టర్ శ్యాం ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖలు నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించడం పై జిల్లా అధికారులు దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి , మార్చి 02 (విజన్ ఆంధ్ర) : ఈ ఆర్థిక సంవత్సరం ముగియనున్న దృష్ట్యా ఆయా శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించడం పై జిల్లా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో పెట్టుకోవద్దని అన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. హాస్టళ్ల తనిఖీపై నిర్దేశించిన ప్రొఫార్మాలో మండలాల ప్రత్యేక అధికారులు నివేదికను సమర్పించాలని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగియను న్నందున ఆయా పద్దుల కింద మంజూరైన నిధులు, చేపట్టిన పనులను నిర్దేశించిన సమయంలో గా పూర్తిచేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, బడ్జెట్ వృధా కాకుండా చూడాలని అన్నారు. వేసవి కార్యచరణ ప్రణాళిక కు సంబంధించి ప్రత్యేక అధికారులు వెంటనే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ, స్కాలర్షిప్ ల మంజూరు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇతర ఇంజనీరింగ్ శాఖలు, తదితర శాఖల ద్వారా చేపట్టిన పనులన్నిటిని ఎట్టి పరిస్థితులలో ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తి చేయాలన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాల న్నారు. మార్చి 15 నుండి 20 మధ్యలో రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా మండలాల ప్రత్యేక అధికారులు భాగస్వాములు కావాలని, రాష్ట్ర జిల్లా స్థాయి నుండి ఎప్పటికప్పుడు రూపొందించే అన్ని రకాల కార్యాచరణ పనులలో భాగస్వాములై విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చే తోఫా పంపిణీ, మహిళా యోజన, కుట్టు మిషన్ల పంపిణీ, తదితర కార్యక్రమాలన్నింటిని మండలాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం (123) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (59) ఫిర్యాదులు , జిల్లా అధికారులకు(64) ఫిర్యాదులు వచ్చాయి.


## రాఘవపురం గ్రామంలో పెండింగ్ లో ఉన్న పెన్షన్ లను మంజూరు చేయాలి జక్కినగేష్



బీబీనగర్ మార్చ్ 2 (విజన్ ఆంధ్ర) బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో ఉన్న పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్లు వితంతువులు, దివ్యాంగులు, బీడి కార్మికులు, చేనేతన్నలు, కల్లు గీత కార్మికులు హెచ్ఐ వి ఎయిడ్స్ రోగులు ఫైలేరియా రోగులు, ఒంటరి మహిళలు, డయాలిసిస్ రోగులు, వృద్ధులు, వితంతువులు మంజూరు చేయాలని రాఘవపురం వార్డు సభ్యులు జక్కినగేష్ కోరారుసోమవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా అనురాగ్ జయంతి వినతిపత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా మాట్లాడుతూ మొదలైన వర్గాలకు నెలవారి పెన్షన్ను ప్రభుత్వం అందిస్తున్న క్రమం లో ఈ వర్గాలకు చెందిన బీబీనగర్ మండలం, రాఘవాపురం గ్రామానికి చెందిన ప్రజలు ఆన్లైన్ ఆఫ్లైన్ ద్వారా 60 మంది దాకా దరఖాస్తు చేసుకోవడం జరిగింది కాని నెలలు గడుస్తున్నప్పటికీ వారిక పెన్షన్ రాకపోవడంతో వారు, పెన్షన్ రాకపోవడానికి గల కారణాలు తెలుసుకొనుటకు మీసేవా కేంద్రాలకు వెళ్ళగా సైట్ ఓపన్ కాక కారణాలు ఇబ్బందులు అని అన్నాడు. అర్హత కలిగినప్పటికి ఏదైనా సాంకేతిక కారణాల వల్ల పెన్షన్ మంజూరులో ఆలస్యం అగుచున్నదా తెలియడం అని అన్నారు. అలాగే ఎన్నికల హామీలు భాగంగా పెంచిన పెన్షన్స్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు కావున తమరు పరిశీలించి, అర్హత కలిగిన వారికి పెన్షన్ మంజూరు చేయించి, లబ్దిదారులను ఆదుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో రాఘవపురం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు. దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి. బండారి అశ్విని రాఘవేందర్ గౌడ్. బుయ్య పాండు. గుంటిమిది విజయ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు, పింఛన్లు కల్పించాలి

### జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ ప్రజానాట్యమండలి వినతి



బెల్లంపల్లి మార్చి 02 విజన్ ఆంధ్ర మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర విశిష్టమని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో గ్రామాలు, పట్టణాల్లో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిన కళాకారులు ప్రస్తుతం నిరుద్యోగ సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో కళాకారుల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు ఇచ్చే విధంగా కళాకారులకు కూడా నిర్దిష్ట శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. వృద్ధులైన కళాకారులకు గౌరవ పింఛన్లు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అలాగే డీపీఆర్ఓ ద్వారా జిల్లావ్యాప్తంగా వృత్తి కళాకారులకు కళా ప్రదర్శనల అవకాశాలు కల్పించాలని, సాంస్కృతిక సారథిలో పనిచేస్తున్న కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగుంట చంద్రశేఖర్, మిట్టపల్లి పౌల్, గంగారామ్, బియ్యాల ఉపేందర్, బబ్బర్ రాజేందర్, చొప్పదండి కిషన్, మిట్టపల్లి మల్లేష్, బొంకూరి రామచందర్, రవి, పుష్ప, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవ జన్మలోనే ముక్తి సాధించాలి

### -- శ్రీ శ్రీ దత్త అవధూత చక్రవర్తి శ్రీ రామదూత స్వామి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 2 విజన్ ఆంధ్ర మానవ జన్మలోనే పునర్జన్మ లేకుండా గురు ఆదేశాలు పాటించి సాధించాలని శ్రీ శ్రీ దత్త అవధూత చక్రవర్తి భగవాన్ శ్రీ రామదూత స్వామి అన్నారు. సమాజ హితం కోరి ప్రజలంతా సుఖశాంతులతో పాడిపంటలు పండి ప్రజ్వారిల్లాలని ఆశీర్వదిస్తూ సోమవారం శ్రీ శ్రీ రామదూత స్వామి హైతాబాద్ ఆశ్రమంలో మంత్రపదోషం చేశారు. ఈ సందర్భంగా పూజ్య స్వామీజీ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. సమస్త ప్రాణకోటిలో అనేక రకాల జీవులు ఉన్నప్పటికీ జీవుల్లంనింటిలో మానవ జన్మ చాలా పవిత్రమైందన్నారు. మనుషులు మాత్రమే ముక్తిని పొందేందుకు దైవ ప్రార్థన చేస్తూ పునర్జన్మ లేకుండా ప్రయత్నం చేస్తారన్నారు. ఏ ఇతర జీవులకు కూడా ఇలా ప్రయత్నాలు , ఆలోచన చేయవని వాటికి ఉండవన్నారు. మనిషి జన్మించిన తర్వాత సత్ప్రవర్తనతో మంచి ఆలోచన కలిగి దైవభక్తితో మనుగడ సాగిస్తూ తోటి వారికి సహాయ పడాలని అన్నారు. ఈ సందర్భంగా భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ కోరుతూ తెల్ల కాగితంపై రాసి ఇచ్చిన పత్రాలను శ్రీ శ్రీ రామదూత స్వామి నేరుగా భక్తుల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్త ప్రాణకోటిలోని మానవులంతా శాంతి ప్రవర్తనతో సుఖశాంతులతో కలహాలు ఈర్షలు లేకుండా కుటుంబమంతా కలిసి సంతోషాలతో తులతూగాలని , ఐశ్వర్యవంతులుగా కొనసాగాలని భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులందరికీ ఆశ్రమంలోని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు, ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు ,వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు.

# జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం

## ఆలేరు పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక




నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 2, తేదీ 01.03.2026 ఆదివారం రోజు కల్వకుర్తి పట్టణంలో బాలురు ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలో తెలకపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరుకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని ఎం మధుప్రియ, అండర్ 14 సంవత్సరాలలో బాలికల విభాగంలో 60 మీటర్ల పరుగు పందెములో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యింది ఈనెల 15న హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స లో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. నరహరి , ఫిజికల్ డైరెక్టర్ ఘా.బాలయ్య తెలిపారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ సర్పంచ్ ఆనంద్ గారు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి అమృతమ్మ గారు గ్రామ పెద్దలు వీరిని అభినందించారు.

## హోలీ రోజే చంద్రగ్రహణం

### వికారాబాద్ బ్రాహ్మణ సంఘం కీలక ప్రకటన



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 02 (విజన్ ఆంధ్ర) : రాబోయే హోలీ పండుగ, చంద్రగ్రహణ సమయాలపై వికారాబాద్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జ్యోషి సుభాష్ చంద్రకాంత్ శర్మ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ విద్వత్ సభ నిర్ణయించిన శాస్త్రీయ ప్రమాణాల ప్రకారం భక్తులు ఈ క్రింది సమయాలను పాటించాలని ఆయన సూచించారు.ముఖ్యమైన వివరాలు: మార్చి 2 (సోమవారం) శాస్త్రోక్తంగా కామ దహన కార్యక్రమం నిర్వహించాలి మార్చి 3 (మంగళవారం)లి ఉదయం హోలీ పండుగ జరుపుకోవాలి గ్రహణ సమయంలి అదే రోజు మధ్యాహ్నం 3:20 గంటల నుండి రాత్రి 6:47 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. శుద్ధి కార్యక్రమాలు: గ్రహణం వీడిన తర్వాత, అంటే రాత్రి 7:00 గంటల అనంతరం స్నానమాచరించి నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలిఈ విషయంలో ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకావద్దని, కేవలం విద్వత్ సభ ధృవీకరించిన ఈ సమయాలనే ప్రామాణికంగా తీసుకోవాలని శర్మ స్పష్టం చేశారు.

## కబరస్తాన్ దారిని యధావిధిగా కొనసాగించాలి

### ఇటీవల సంబంధం లేని వ్యక్తులు అక్రమంగా గోడ కడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలి. మదీనా జామా మసీదు సభ్యుల డిమాండ్



భూపాలపల్లి జిల్లా (గణపురం) 02 మార్చి (విజన్ ఆంధ్ర)భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ గ్రామ శివారులో ఉన్న కబరస్తాన్‌కు గతంలో ఉన్న దారిని యథావిధిగా కొనసాగించాలని మదీనా జామా మసీదు సభ్యులు డిమాండ్ చేశారు. మసీదులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ :--చెల్పూర్ గ్రామ శివారు సర్వే నం. 886/2 లో వక్ఫ్ బోర్డు గెజిట్ ప్రకారం ఎకరం 1-25 గుంటల కబరస్తాన్ భూమి తమకు ఉందని తెలిపారు. తమ తాత, ముత్తాతల కాలం నుండి ఆ భూమిలో సమాధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆ కబరస్తాన్‌కు రైస్ మిల్లుకు వెళ్లే దారి నుండి సుమారు 10 మీటర్ల వెడల్పుతో దారి ఉందని వివరించారు.అయితే ఇటీవల భూమితో సంబంధం లేని కొందరు వ్యక్తులు అక్రమంగా కబరస్తాన్‌కు వెళ్లే దారిని మూసివేసి గోడ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. దీంతో తమ పెద్దల సమాధుల వద్దకు వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ కావటి రజిత రవీందర్, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి దారిని మూసివేసిన వారిపై చర్యలు తీసుకుని, పూర్వీకుల కాలం నుండి ఉన్న దారిని అలాగే కొనసాగించేలా చూడాలని కోరారు.ఈ సమావేశంలో మసీదు గ్రామ కమిటీ అధ్యక్షులు ఇమామ్, ఆయుబ్ ఖాన్, షఫీ, అక్బర్, అమ్జద్, ఖాదర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ యం పోలీస్ స్టేషన్ లో అధికారులు మారిన మారని సమాచార హక్కు చట్టం 2005 బోర్డు




ఆత్మకూర్(యం) మార్చ్ 2(విజన్ ఆంధ్ర) యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ యం పోలీస్ స్టేషన్ లో గత సంవత్సరం ఎస్సై కృష్ణయ్య మరియు రైటర్ రామచంద్రయ్య బదిలీ కాగా ఎస్సై స్థానంలో సీఐ హనుమంత్ మరియు స్టేషన్ రైటర్ గా ప్రియాంక విధుల బాధ్యతలు స్వీకరించి దాదాపు ఆరు నెలలు కావొస్తున్న ఫిర్యాదు దారులకు అందుబాటులో లేని సమాచార హక్కు బోర్డు పౌర సమాచార అధికారి పేరు సహాయ పౌర సమాచార అధికారి పేర్లు హోదాలు సంప్రదింపు వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని అధికారులు పారదర్శకంగా పనిచేసే ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండాలని ఫిర్యాదుదారులు తెలిపారు.




కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 2 (విజన్ ఆంధ్ర)సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .జిల్లా స్థాయి సలహా కమిటీ (డి ఎల్ ఏ సి) సమావేశంజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన జిల్లాలో ఆహార భద్రత విద్యాసంస్థలలో నాణ్యమైన భోజన సరఫరా అంశాల పై జిల్లా స్థాయి సలహా కమిటీ (డి ఎల్ ఏ సి) సమావేశం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 కింద న్యాయనిర్ణేత అధికారిగా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన వివిధ కమిటీలకు అధిపతిగా వ్యవహరించి, జిల్లా స్థాయిలో ఆహార భద్రతా అధికారుల పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు.జిల్లాలో ఆహార నాణ్యత మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.జిల్లా వైద్య అండ్ ఆరోగ్య అధికారి (డి ఎం హెచ్ ఓ)ప్రభుత్వ నివాస విద్యాసంస్థలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించి, ప్రతి నెల ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలిఅత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మందుల నిల్వలు, వైద్య సదుపాయాలను సిద్ధంగా ఉంచాలికౌమారదశ బాలికలకు ఐరన్ అధికంగా ఉండే మాత్రలు అందించి రక్తహీనతను తగ్గించాలి.ఫుడ్ పాయిజనింగ్ ఘటనల సమయంలో ఆహార భద్రతా విభాగంతో సమన్వయం చేసుకోవాలి.జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందించబడుతున్నదీ క్రమం తప్పకుండా తనిఖీ చేయాలిప్రతి పాఠశాలలో ఆహార భద్రతా కమిటీలు ఏర్పాటు చేయాలివిద్యార్థులకు వడ్డించే ముందు ఆహారాన్ని కమిటీ సభ్యులు రుచి చూసే విధానం అమలు చేయాలిసురక్షిత తాగునీటి సరఫరా , ఆర్ ఓ ప్లాంట్లు, నీటి ట్యాంకుల శుభ్రతను పర్యవేక్షించాలివంటగదుల్లో పరిశుభ్రత పాటిస్తూ వంటవారు చేతి తొడుగులు, టోపీలు ధరించేలా చూడాలిపరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి వడ్డించేలా చర్యలు తీసుకోవాలివంటచేసేవారికి , ఆహార నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలిజిల్లా సంక్షేమ అధికారిగిరిజన విద్యార్థులు, పిల్లల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి.ఆరోగ్య శిబిరాల నిర్వహణలో వైద్య శాఖతో సమన్వయం చేసుకోవాలి.వ్యక్తిగత పరిశుభ్రత పారిశుధ్యం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలికౌమార బాలికల లో రక్తహీనత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి.అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను ఎఫ్ ఎస్ యస్ ఏ ఐ కింద ఉచితంగా నమోదు చేయించాలి.ఆహార నిర్వాహకులందరిలో అవగాహన పెంపొందించాలి.జిల్లా పంచాయతీలి రాజ్ అధికారిగ్రామపంచాయతీ స్థాయిలోని అన్ని ఆహార వ్యాపార నిర్వాహకులను ఎఫ్ ఎస్ ఏ ఐ కింద నమోదు చేయించాలని సూచించాలిమండల స్థాయిలో లైసెన్స్ మేళాలు/రిజిస్ట్రేషన్ శిబిరాల సమయంలో ఆహార భద్రతా శాఖతో సమన్వయం చేసుకోవాలిఫుడ్ పాయిజనింగ్ ఘటనల సమయంలో తక్షణ సమన్వయం చేయాలి.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆహార వ్యాపార నిర్వాహకులు ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా ఆహార భద్రత అధికారి శిరీష, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రవీందర్, జిల్లా విద్యశాఖ అధికారి రాజు, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ఫుడ్ సేఫ్టీ అధికారి విక్రమ్ , తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**ఆన్లైన్ లో మండల తహశీల్దార్,ఎం.పి.డి.ఓ లతో మాట్లాడి సమస్యలు పరిష్కారం కు కలెక్టర్ ఆదేశాలు**

**ప్రజావాణి లో దరఖాస్తులు 148 స్వీకరణ**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 2 విజన్ ఆంధ్ర ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరం పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.ప్రజల నుండి వచ్చిన వినతులు స్వీకరిస్తూ వారు చెప్పిన సమస్యలు సావధానంగా విని సమస్యల పరిష్కారం కు అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.మండల తహశీల్దార్ లు,ఎం.పి.డి.ఓ లతో సంబంధిత మండల సమస్యలు ఫిర్యాదులు స్వీకరించి వారితో ఆన్లైన్ లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్,ఎం. పి.డి.ఓ,ఎం.పి.ఓ సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమం కు హాజరై ప్రజల సమస్యలు పరిష్కారం కు చొరవ చూపాలని సూచించారు.మిడ్జిల్ మండల తహశీల్దార్ ,ఎం.పి.డి.ఓ లతో మాట్లాడి పాఠశాల ఆక్రమణ,పెన్షన్ సంబంధించిన సమస్యలు పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు వివయోవృద్ధులు తమ కుమారుడు నిరాదరణ కు గురైన వారు ఫిర్యాదులపై ఆర్.డి.ఓ కు ఆదేశాలు జారీ చేశారు. ల్యాండ్ సర్వే,రెవిన్యూ,గృహ నిర్మాణం,వృద్ధాప్య పెన్షన్ లు,మున్సిపాలిటీ,పంచాయతీ,ఇతర శాఖల సంబంధించిన వివిధ సమస్యలపై 148అంది ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదులు అంద చేశారు.ఇంచార్జిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ సి.ఎం.ప్రజావాణి,ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ లో నున్న ఫిర్యాదులు వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు జిల్లా అధికారులు తమకు కేటాయించిన గురుకులాలు, హాస్టల్ లు పిబ్రవరి మాసం కు సంబంధించి తనిఖీ లు పూర్తి చేయాలని ఆయా అధికారులకు సూచించారు.సమావేశంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి ఆర్.డి.ఓ నర్సింహులు,ఆర్.డి.ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్.పి.,రెవెన్యూ అధనపు కలెక్టర్,అధికారులునూతన కలెక్టర్ ఖుష్బూ గుప్తా ను కలెక్టర్ కార్యాలయం లో ఎస్.పి. డి.జానకి,రెవెన్యూ అధనపు కలెక్టర్ హరిప్రియ,ఆర్.డి.ఓ నవీన్,జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సునీత,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె. కృష్ణ,జిల్లా సాధారణ ఆసుపత్రి సూపరిండెంట్ డా.రంగా అజ్మీరా,బి.సి.సంక్షేమ శాఖ అధికారిని ఇందిర,మత్స్య శాఖ అధికారిని రాధా రోహిణి,ఎల్.డి.ఎం. చంద్ర శేఖర్,వివిధ శాఖల అధికారులు,సిబ్బందితదితరులు కలిసి మొక్క,పుష్పగుచ్చం లు అంద చేసి శుభాకాంక్షలు తెలిపారు

## కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకు ప్రోత్సాహం లేదు

**మోదీ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి ఏటా పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్..**

**--బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి**



కరీంనగర్ 02, సోమవారం విజన్ ఆంధ్ర.. బ్యూరో కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకు ప్రోత్సాహం లేకుండా పోయిందని , మోడీ ప్రభుత్వం క్రీడాకారులను , క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం క్రీడా పోటీల్లో బాగా మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో సోమవారం మానకొండూర్ జడ్పి పాఠశాల లో క్రీడలను నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి క్రీడాకారులను గుర్రాల వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి తో కలిసి పోటీలను ప్రారంభించారు. వాలీ బాల్, కబడ్డీ, ఖో ఖో తో పాటుగా అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు.క్రీడల్లో ప్రతిభ పాటవాలను చూపించిన వారికి విద్యా రంగాల్లో రిజర్వేషన్ లభిస్తుందని పేర్కొన్నారు.క్రీడలతో దేహ దారుఢ్యం పెరిగుతుందని అన్నారు. పాఠశాల స్థాయి నుండే క్రీడల పై శ్రద్ధ చూపించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.క్రీడలను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశ స్థాయిలో ప్రతీ నియోజకవర్గ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఇటువంటి క్రీడలను నిర్వహించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లో ఎంపీ లు ముందుకు కొనసాగుతున్నారని, ఆ దిశలోనే స్థానిక ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారం తో ఈ క్రీడలను నిర్వహించినట్లు పేర్కొన్నారు.క్రీడాల నిర్వహణ పై జిల్లా సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ పర్యవేక్షణ చేశారు.ఇట్టి క్రీడలకు అంపైర్ లు గా సంపత్, అనిల్, శ్రీధర్, వెంకటేష్ అరవింద్ లువ్యవహారించారు.మానకొండూర్ అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, కేశవపట్నం అధ్యక్షులు ఎనుగుల అనిల్, తిమ్మాపూర్ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, గన్నేరువరం అధ్యక్షులు తిప్పర్తి నికేష్,జిల్లా నాయకులు భాషబోయిన ప్రదీప్, దూలం కిరణ్, బోనాల మోహన్, గడ్డం అరుణ్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, అశ్విన్, ఉషాకోయిల రమేష్, అరెల్లి శ్రీహరి,శీలం కుమార్ యాదవ్,వీరగోని రాజు, రేగూరి సుగుణాకర్, మాదాసు కుమార్, రాచమల్ల శ్రీనివాస్, సాయి లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన ఆరోగ్య పథకం విధి విధానాలు విడుదల చేయాలి




ఖమ్మం మార్చ్ 2 (విజన్ ఆంధ్ర) పెన్షనర్లు మరియు ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ విధివిధానాల ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈరోజు పెన్షనర్స్ భవన్లో జరిగిన ఖమ్మం నగర శాఖల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా ఖమ్మం జిల్లా నుండి ఎన్నికైన దుబ్బాకుల శ్రీనివాసరావు అభినందన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ నూతన ఆరోగ్య పథకంలో భాగంగా వైద్య చికిత్స నిబంధనల అమలు జీవోలను విడుదల చేయాలని అదే విధంగా పెన్షనర్ల పెండింగ్ బకాయిల కోసం ప్రతినెలా ప్రభుత్వం విడుదల చేస్తున్న 700 కోట్లు ఏమాత్రం సరిపోనందున ప్రతినెల 1500 కోట్లు విడుదల చేసి పెన్షనర్ల దీర్ఘకాలిక బకాయిల చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెలలో అసెంబ్లీ సమావేశాలు జరగనున్నందున పెన్షనర్ల ఆందోళనకు తావు లేకుండా సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ మరియు ఖమ్మం నగర నాలుగు శాఖల బాధ్యులు కలిసి దుబాకుల వెంకటేశ్వర్లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ నాయకులు ఆర్ వెంకటనారాయణ ఎస్ పూర్ణచంద్రరావు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి టి జనార్దన్ కాజా మొయినుద్దీన్ ఉపేందర్ రావ్ జానయ్య తో పాటు ఖమ్మం నగర శాఖల నాయకులు పి బసవరావు యు వెంకటేశ్వర్లు సిహెచ్ బాబు ఆదినారాయణ నాగేశ్వరరావు రాధాకృష్ణ రమేష్ రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 02 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ వింగ్ కళాశాల, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై

ఆరా తీశారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం మార్చి 2 (విజన్ ఆంధ్ర)రంగుల పండుగ హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని నామ కోరుకున్నారు.


## ఇంటి వద్దకే రాములోరి కల్యాణ తలంబ్రాలు

### ఆర్టీసీ డిపో మేనేజర్ టి. శ్రీనివాస్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 02,(విజన్ ఆంధ్ర)శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని భద్రాచలం లో జరుగు శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవ తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే చేరవేసేందుకు టిజిఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ టి. శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను సోమవారం తన కార్యలయంలో ఆవిష్కరించారు. శ్రీ సీతారాముల కల్యాణనికి భద్రాచలం వెళ్లలేని భక్తులకు ఈ కార్యక్రమం ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. తలంబ్రాలను కేవలం రూ, 151చెల్లించి బుక్ చేసుకోవచ్చన్నారు, ఝఝ్.స్త్రంతీఝ శ్రీశీస్త్రఱఓఅఎ.ఝశీ.ఇన్ ద్వార గాని,మంచిర్యాల డిపో పరిధిలోని అన్ని కార్గో సెంటర్ల లో బుకింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్ లో తలంబ్రాలతో పాటు ముత్యాలు కూడ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, సూపరింటెండెంట్ రాజబాబు, సీనియర్ అసిస్టెంట్ మహేందర్, కార్గో ఇంచార్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గరాజరాజేశ్వర దేవాలయంలో అన్నదాన కార్యక్రమం




బెల్లంపల్లి మార్చి 02 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు చేసారు, అనంతరం భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సోమవారం అన్నదాతలుగా గందే స్వప్న శ్రీనివాసు, కుమారుడు శ్రీశాంత్ ఆలయంకు 30 కిలోల గంజును బహూకరించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించారు. అలాగే బెల్లంపల్లి పట్టణానికి చెందిన పెద్ది లహరి రాజేందర్, కుమార్తెలు ప్రణవి, ఆదిత్యలు కూడా 30 కిలోల గంజును అన్నదాన కార్యక్రమంకు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు మహేష్, సభ్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి సోమవారం జరిగే అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు

# అధ్యక్షులుగా పంతంగి మారుతీ నియామకం

ఖమ్మం, మార్చి 2 (విజన్ ఆంధ్ర)బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని మధు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని బిసి జాతి బిడ్డలకు జరుగుతున్న అన్యాయాలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది . వారి చే బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా పంతంగి మారుతీ కి నియామక పత్రం అందించడం జరిగింది . మారుతీ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ నుంచి బిసి సంక్షేమ సంఘం లో కొంత మంది నాయకులు చేరడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు యాదవ్ , జిల్లా గౌరవ సలహాదారులు పద్మాచారి , జిల్లా ఉపాధ్యక్షులు పార్థసారథి జిల్లా కార్యదర్శి మక్కాల వెంకన్న , యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గునిగంటి వీరన్న , యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చిన్నంశెట్టి రామకృష్ణ , బిసి ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా, మార్చి 02,(విజన్ ఆంధ్రా);సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం మంచి విషయమని అన్నారు. శ్రీపాదరావు చేసిన మంచి పనులే ఆయనను జనాల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేశాయని, నేటి తరానికి ఆయన ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలు, లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిటిడివో అంబాజీ, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటిదాకా ఒక లెక్క...ఇకపై మరో లెక్క


**ఇళ్ల నిర్మాణాలకు డబ్బులు అడగొద్దు...దరఖాస్తుదారులను ఇబ్బంది పెట్టొద్దు**
**బ్రోకర్లు, ఏజెన్సీల ద్వారా లంచాలు తీసుకుంటే ఇబ్బందులు తప్పవు**
**కరీంనగర్ కార్పొరేషన్ లో మార్పుకు శ్రీకారం చుట్టిన బండి సంజయ్**



కరీంనగర్,02, సోమవారం విజన్ ఆంధ్ర బ్యూరో.."ఒక్క ఛాన్స్ ఇవ్వండి. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి. మార్పు చూపిస్తా. అవినీతికి తావు లేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేస్తా." మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఇదే ప్రధాన అస్త్రంగా చేసుకుంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన ప్రచారమిది. బండి సంజయ్ విజప్తికి సానుకూలంగా స్పందించిన కరీంనగర్ ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీజేపీకి అత్యధిక స్థానాలను అప్పగించి మేయర్ పీఠాన్ని కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ఇచ్చిన మాటకు కట్టుబడి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రక్షాళనకు నడుం బిగించారు. అందులో భాగంగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో కలిసి ఈరోజు ఉదయం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశమయ్యారు. టౌన్ ప్లానింగ్ విభాగం డీసీపీ, ఎసీపీలుసహా సిబ్బంది అంతా హాజరైన ఈ సమావేశంలో "ఇప్పటిదాకా ఒక లెక్క. ఇకపై మరో లెక్క. ఇళ్ల నిర్మాణాలకు అనుమతుల కోసం డబ్బులు అడగొద్దు...బాధితులను ఇబ్బంది పెట్టొద్దు. అవినీతికి తావు లేకుండా ఇంటి అనుమతుల కోసం వచ్చే ప్రజలకు సులువుగా అనుమతి ఇచ్చేలా చేయాల్సిందే. బ్రోకర్ల ద్వారా ఏజెన్సీలను పెట్టుకుని ప్రజలను వేధిస్తూ లంచాలు తీసుకుని అనుమతి ఇవ్వాలనుకుంటే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదు. అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే వెంటనే బదిలీపై వెళ్లవచ్చు. నిజాయితీగా రూల్స్ ప్రకారం పనిచేసే వాళ్లపై మా రాజకీయ ఒత్తిళ్లు ఉండవు. వాళ్లపై ఈగ కూడా వాలనివ్వను. కంటికి రెప్పలా కాపాడుకుంటా."అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..మిమ్ముల్ని బెదిరించడానికో, భయపెట్టడానికో పిలవలేదు. పూర్తి పారదర్శకతతో పనిచేయాలి. మీరు నిజాయితీగా, నిబంధనల ప్రకారం పనిచేస్తూ ఇంటి పర్మిషన్ల కోసం మీ వద్దకు వచ్చే ప్రజలకు సులువుగా అనుమతి ఇచ్చే విషయంలో మీకు పూర్తిగా స్వేచ్ఛనిస్తున్నా. మీరు తప్పు చేస్తే భగవంతుడు కూడా మిమ్ముల్ని కాపాడలేరు. మీపై రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా పట్టించుకోవద్దు. మా బీజేపీ కార్పొరేటర్ల నుండి ఒత్తిళ్లు రాకుండా నేను చూసుకుంటా. మీరు మాత్రం నిజాయితీగా ఉంటూ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిందే. అట్లా చేస్తే మీపై ఈగను కూడా వాలనివ్వను. మిమ్ముల్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యతను పూర్తిగా నేనే తీసుకుంటా. రూల్స్ కు భిన్నంగా అధికార పార్టీతో అంటకాగుతూ అవినీతికి పాల్పడుతూ ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం నష్టపోయేది మీరే. ఇకపై మీ దగ్గరకు వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు. కసరుకోవద్దు. చిరునవ్వుతో పలకరించండి. వారికి నిబంధనలను వివరించి అందుకు అనుగుణంగా అనుమతి కోసం దరఖాస్తు చేసుకునేలా సహకరించండి. అనుమతి ఇవ్వండి. టౌన్ ప్లానింగ్ అంటేనే కరప్షన్ అనే భావన ప్రజల్లో పేరుకుపోయింది. ఇప్పటిదాకా ఒక లెక్క. ఇకపై మరో లెక్క. టౌన్ ప్లానింగ్ లో కరప్షన్ పై మీడియాలో వార్తలు వస్తే వెంటనే స్పందించాలి. తగిన చర్యలు తీసుకోవాలి. ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే సులువుగా అనుమతి ఇవ్వాలే తప్ప రూల్స్ పేరుతో రకరకాల కొర్రీలు పెట్టి ప్రజలను ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిప్పించుకోవచ్చు. బ్రోకర్లతో, ఏజెన్సీలతో పని లేకుండా వాళ్లకు పైసలిచ్చుకునే పని లేకుండా ఈజీగా ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలి. అందుకోసం మున్సిపల్ ఆఫీసుకు వచ్చే ప్రజల కోసం "హెల్ప్ డెస్క్" తరహా టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక పేరుతో డెస్క్ ను ఏర్పాటు చేయాలి. కరీంనగర్ మున్సిపల్ పాలక వర్గం మారింది. నెలరోజుల్లో కచ్చితంగా మార్పు కన్పించాలి. కొత్త పాలకవర్గం మార్క్ చూపాల్సిందే. కొంత మంది అధికారులు సొంతంగా బ్రోకర్లను, ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుని వాళ్ల ద్వారా పనులు చేయిసస్తూ పైసలు దండుకుంటున్నారు. ఇకపై అట్లా ఉండటానికి వీల్లేదు. అవినీతితో సంపాదించిన పాపపు సొమ్ము ఎక్కువ కాలం ఉండదు. మీ కుటుంబానికి ఆ సొమ్ము మంచిది కూడా కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎవరైనా ఇంకా అవినీతిని కొనసాగిస్తామనుకుంటే మాత్రం కరీంనగర్ లో ఉండటానికి వీల్లేదు. బదిలీపై వెళ్లొచ్చు. వాళ్లకు నేను సహకరించి బదిలీ చేయిస్తా. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏ విభాగంలో ఏ అధికారి ఏ విధంగా పనిచేస్తున్నారు? అవినీతికి పాల్పడుతున్నారా? అధికార పార్టీతో అంటకాగుతున్నారా? అనే విషయాలన్నీ నాకు తెలుసు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న నాకు ప్రత్యేకంగా ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉంటుంది. మున్సిపల్ అధికారులపై నిఘా ఉంటుంది. మీరేం చేస్తున్నారో పక్కా సమాచారం వస్తుంది. గతంలో మీరు ఏం చేశారో నాకు అనవసరం. ఇకపై మాత్రం అవినీతికి దూరంగా ఉండాలి. పనుల కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా అనుమతి ఇవ్వాలి. సహకరించాలి. అనుమతి లేకుండా అనధికారికంగా ఇండ్లు, కమర్షియల్ భవనాలు నిర్మిస్తుంటే... ఆరంభంలోనే వాటిని ఆపాలి. నోటీసులివ్వాలి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం ఎన్ని నిర్మాణాలు అక్రమంగా, అనధికారికంగా కొనసాగుతున్నాయో గుర్తించి వాటన్నింటినీ వారం రోజుల్లోపు నోటీసులివ్వండి. నోటీసులకు సమాధానం ఇవ్వకపోయినా, అక్రమ నిర్మాణాలను కొనసాగించినా కొరడా ఝుళిపించండి. డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సహాయం వాటిని కూల్చివేయండి. ప్రభుత్వ స్థలాలను పూర్తిగా కాపాడాలి. గతంలో కరీంనగర్ లో ఇంటి ముందు ఇసుక, కంకర కన్పిస్తే ఒకవైపు కార్పొరేటర్లు, ఇంకోవైపు టౌన్ ప్లానింగ్ అధికారులు వాలిపోయి బెదిరించి వసూళ్లు చేసే వాళ్లు. అలాంటి కార్పొరేటర్లను ప్రజలు తిరస్కరించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన వాళ్లలో 46 మంది కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లే ఉన్నారు. ముఖ్యంగా బీజేపీ కార్పొరేటర్లు అలాంటి వాటి జోలికి పోరు. ఇతర పార్టీల కార్పొరేటర్లు ఎవరైనా వాటికి అలవాటు పడితే రూల్స్ ప్రకారం వ్యవహరించండి. ఇకపై అలాంటి వాటికి తావు లేకుండా ఉండటం కోసం మూడు రోజుల్లోగా కార్పొరేటర్లు, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, శానిటేషన్ విభాగాల అధికారులతో "అవగాహన సదస్సు"ను ఏర్పాటు చేయండి. మళ్లీ చెబుతున్నా. మా నుండి మీపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు ఉండవు. స్వేచ్ఛగా పనిచేసుకోవచ్చు. నెలరోజుల్లో మున్సిపల్ ఆఫీసులో మార్పు రావాలి. కరీంనగర్ లో ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే చాలా సులువుగా అనుమతి వస్తుందనే నమ్మకం ప్రజలకు రావాలి. ఆచరణలో చూపాలి. కరీంనగర్ స్ఫూర్తితో రాష్ట్రమంతటా టౌన్ ప్లానింగ్ విభాగంలో మార్పులకు నాంది పలకాలి. ఆ విధంగా మీరు పనిచేసి చూపండి. కరీంనగర్ కు ఐకానిక్ గా ఉండే ప్రాజెక్టులు ఏమైనా ఉంటే చెప్పండి. వాటి అమలు కోసం, నిధుల కోసం నేను ప్రయత్నిస్తా. పెద్ద ఎత్తున సీఎస్సార్ ఫండ్స్ తీసుకొస్తా. అతి త్వరలోనే "అటల్ క్యాంటీన్" లను ఏర్పాటు చేసి ఆసుపత్రులు, మార్కెట్ కూడళ్లలో పేదలకు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని కడుపు నిండా పెట్టేలా చర్యలు తీసుకుంటా

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి


**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 02,(విజన్ ఆంధ్ర)ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్, బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమ పేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి, చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్ నిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. డీ మార్కేషన్, జాతీయ రహదారుల విస్తరణలో అవార్డు పెంచాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల కబ్జాలు, బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని, అంత్యోదయ కార్డు మంజూరు కొరకు ఇతర అంశాలపై దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఘనంగా దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిఅనంతరం దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రోగ్రాం అధికారులు, సిబ్బందితో సమీక్ష


**ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం సమిష్టి బాధ్యత**
**డాక్టర్ రవీంద్ర నాయక్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్**



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 2 (విజన్ ఆంధ్ర) డాక్టర్ రవీంద్ర నాయక్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ నేడు వరంగల్ జిల్లా పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యవేక్షించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు , ప్రోగ్రాం అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను తెలుసుకొని ఈ క్రింది సూచనలు చేయడం జరిగినదిప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల వివరాల యొక్క ఘనాంకాలను పరిశీలించడం జరిగినదిప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ప్రజల అవసరాల కొరకు ప్రభుత్వము ఏర్పాటు చేసినవి అందులో పని చేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రజలకు అందించవలసిన సేవలను సమయ పాలన పాటించి ఎలాంటి అంతరాయం కలగకుండా సేవలందించాలని సూచించారు. ప్రోగ్రాం అధికారులు ప్రతి మెడికల్ ఇన్స్టిట్యూట్ ను క్రమము తప్పకుండా పర్యవేక్షణలు చేస్తూ ఫలితాలు రాబట్టడానికి సిబ్బందిని ప్రోత్సహించాలని కోరినారు. సంక్రమిత అసంక్రమిత వ్యాధుల పైన నిరంతరము సర్వేల ద్వారా తెలుసుకొని పరీక్షలు చికిత్సలు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలలో గర్భిణీ స్త్రీల నమోదు వ్యాధి నిరోధక టీకాల పట్టికలో సూచించిన విధంగా అవసరమున్న ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపినారు. 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వయసు కలిగిన ఆడపిల్లలకు క్యాన్సర్ రాకుండా త్వరలో హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభిస్తామని తెలిపినారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో సిజేరియన్ సెక్షన్లు జరగకుండా గర్భిణీ స్త్రీలకు వారి సంబంధిత కుటుంబ పెద్దలకు అవగాహన కల్పించి సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి వ్యక్తి వారి ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని ప్రతిరోజు ప్రభుత్వం నిర్దేశించిన బయోమెట్రిక్ అబస్ సిస్టం ద్వారా అటెండ్ కావాలని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపైన చర్యలు ఉంటాయని హెచ్చరించినారు. ముందుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మరియు ప్రోగ్రాం అధికారులు పూల బొకేతో ఆహ్వానం పలకడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోడాక్టర్ ప్రకాష్ , డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్ కుమార్, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, పల్లె దవఖాన వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పీఏడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

**అవగాహన చికిత్స లేకుంటే కాలు పోయే ప్రమాదం : డా" శ్రీకాంత్ రాజు**




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 2 (విజన్ ఆంధ్ర)డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఏడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డా ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. ఆదివారం రోజున హనుమకొండలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్నవారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.

# శాసనసభ సభాపతి పదవికి వన్నెతెచ్చిన మహానీయుడు దుద్దిళ్ళ శ్రీపాదరావు



శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం ఐడిఓసి ఆవరణలో శ్రీపాదరావు జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఇతర అధికారులతో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీపాద రావు ప్రజాసేవకు అంకితమై, శాసనసభ స్పీకర్‌గా విశేష సేవలు అందించారని కొనియాడారు. సభ గౌరవ, మర్యాదలను కాపాడటంలో కీలకపాత్ర పోషించారన్నారు. శ్రీపాద రావు ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవకు అంకితభావంతో ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవ కరమైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాస రావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, పలువురు జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓపి జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలో కొత్త కోర్సుల ప్రారంభం




హైదరాబాద్, మార్చి 02 (విజన్ ఆంధ్ర) : చట్ట పరిపాలన, ప్రజాస్వామ్య, పార్లమెంటరీ వ్యవస్థల బలోపేతం లక్ష్యంగా ఓ.పి.జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ ఒక సంవత్సరం వ్యవధి గల మూడు ఎం.ఏ కొత్త మాస్టర్స్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను ప్రారంభించినట్లు తెలిపింది. ఎన్నికల విశ్లేషణ, నిర్వహణ, రాజకీయ కమ్యూనికేషన్, శాసన ముసాయిదా(లెజిస్లేటివ్ డ్రాఫ్టింగ్) రంగాల్లో ఈ కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు యూనివర్సిటీ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా లోక్‌సభ గౌరవ స్పీకర్ ఓం బిర్లా, గౌరవ అతిథిగా కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి(స్వతంత్ర బాధ్యత) అర్జున్ రామ్ మేఘ్వాల్ పాల్గొన్నారు. ఈ కోర్సులను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, విశ్వవిద్యాలయ చాన్సలర్, ఎం.పీ.నవీన్ జిందాల్ తదితర ప్రముఖులు హాజరరై భారత అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, విశ్వవిద్యాలయ వ్యవస్థాపక వైస్ చాన్సలర్ ప్రొ.సి.రాజ్ కుమార్, అడ్మిషన్స్, అవుట్‌రిచ్ డీన్ ప్రొఫెసర్ ఉపాసన మహంతా అభినందించినట్లు చెప్పారు.

# జన్నారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా గాజుల లింగన్న గౌడ్, జాడి వెంకట్**





జన్నారం, మార్చ్ 02 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. సోమవారం రోజున మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మండల విలేకరు లు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీగంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిలువేరు న ర్సయ్య, అధ్యక్షులుగా గాజుల లింగన్న గౌడ్, ప్రధా న కార్యదర్శిగా జాడి వెంకట్, ఉపాధ్యాక్షులుగా ఎంబడి మల్లేశం,అమరగొండ సతీష్, మేడ మురళీ ధర్, కోశాధికారిగా శీల చంద్రశేఖర్, ప్రచార కార్యద ర్శిగా గొనె సత్యం, సంయుక్త కార్యదర్శులుగా నిమి షకవి రాజేందర్, కొండపల్లి ప్రశాంత్, మదిరే సతీష్, ముఖ్య సలహాదారులుగా పూదరి సత్యనారాయ ణ, మందపెల్లి కాంతయ్య, కందుల రమేష్, గడ్డం భానుకిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విలేకరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి



గద్వాల :ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు మరియు వాటి పనితీరు, ఫ్లయింగ్, సెట్టింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ తదితర వివరాలను పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు మరియు ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా ఇతర అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా సంబంధిత తపాలా కార్యాలయంకు పంపించాలన్నారు. అనంతరం పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ సూపరింటెండెంట్ రాజేశ్వర్, పరీక్ష కేంద్రం ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి నిర్వహించిన

## కరీంనగర్ జిల్లా కలెక్టర్



కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 02 (విజన్ ఆంధ్ర)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో గల శ్రీపాదరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ సహా పలువురు అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# మియాపూర్‌లో చైన్ స్నాచింగ్ నిందితుల అరెస్ట్



శేరిలింగంపల్లి .మార్చి 2 : (విజన్ ఆంధ్ర) మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును ఛేధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని మియాపూర్ డిఐ రమేష్ నాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన 36 ఏళ్ల గృహిణి గత నెల 25న మియాపూర్‌లోని వశిష్ట జూనియర్ కళాశాలలో చదువుతున్న తన కుమార్తెను కలిసేందుకు వచ్చారు. అదే రోజు మధ్యాహ్నం కళాశాల రోడ్‌లో బస్ స్టాప్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న సుమారు 70 గ్రాముల మంగళసూత్రం గొలుసును అకస్మాత్తుగా లాగి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనలో గొలుసులో సుమారు 10 గ్రాముల బంగారు భాగాన్ని బలవంతంగా లాగి తీసుకెళ్లగా, మిగిలిన సుమారు 60 గ్రాముల భాగం ఆమె చీరలో చిక్కుకుని ఆమె వద్దే ఉంది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు సాంకేతిక ఆధారాలపై దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. పైపులైన్ రోడ్ ప్రాంతంలో నివసిస్తున్న ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన అభయ్ కుమార్ ధుబే (30), ఆకాశ్ కుమార్ రాజక్ (18)లను అరెస్ట్ చేశారు. పోలీసుల దర్యాప్తులో నిందితులు ఫుడ్ డెలివరీ బాయ్స్‌గా పని చేస్తూ, ఒంటరిగా కనిపించే మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్నట్లు వెల్లడైందన్నారు. చైన్ స్నాచింగ్‌కు ఉపయోగించిన బైక్ ఆధారంగా వారిని అదుపులోకి తీసుకుని, దొంగిలించిన 10 గ్రాముల బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నారు. చైన్ స్నాచింగ్ ఘటనల నేపథ్యంలో పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. రోడ్డుపై నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ద్విచక్ర వాహనాలు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని పోలీసులు పేర్కొన్నారు.

# ప్రజావాణికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా..

గద్వాల :ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి అధికారి ప్రాధాన్యతనిస్తూ తమ శాఖల పరిధిలో వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 71 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులతో మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్ లైన్ లో నమోదు చేసి వారంలోగా పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని దరఖాస్తులకు తగిన కారణాలు పేర్కొంటూ నిబంధనల ప్రకారం తిరస్కరించాలన్నారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుదారులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. వికలాంగులు వయోవృద్ధులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజావాణిలో తమ అర్జీలను ఇచ్చేందుకు వచ్చే ప్రతి ఒక్కరికి వరుస క్రమంలో టోకెన్లు జారీ చేయనున్నట్లు చెప్పారు. ప్రజావాణిలో తమ ఫిర్యాదులను తెలియజేసే ఆయా మండలాల ప్రజలకు జవాబుదారీగా ఉండేందుకు సంబంధిత ఎమ్మార్వోలు, ఎంపీడీవోలను కూడా భాగస్వాములను చేస్తూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి అప్పటికప్పుడు ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నందున ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చే చాలామంది ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియక అయోమయంలో ఉంటున్నారని, వారికి సహకారం అందించేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి ఒక అధికారిని నియమించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనం దుద్దిళ్ల శ్రీపాదరావు: సీపీ డాక్టర్ ఎం. రమేష్



శేరిలింగంపల్లి. మార్చి 2:(విజన్ ఆంధ్ర):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఈరోజు ఘనంగా నిర్వహించారు. కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఎఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజాసేవలో శ్రీపాదరావు చూపిన నిబద్ధత, నిరాడంబరత నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించిన తీరు అద్వితీయమని కొనియాడారు. సభలో క్రమశిక్షణను కాపాడటంతో పాటు పారదర్శకతకు, ప్రజాస్వామ్య విలువలకు ఆయన పెద్దపీట వేశారని గుర్తుచేశారు. ప్రజాహితమే పరమావధిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీ పేర్కొన్నారు.ఎఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి, ట్రాఫిక్ డీసీపీ – × రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ ఎడీసీపీ హనుమంతరావు, వెల్ఫేర్ స్టార్స్ ఆర్ఐ అనిల్, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, అకౌంట్స్ విభాగం ప్రతినిధులు, మినిస్టీరియల్ స్టాఫ్, ఇతర పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మడికొండ డంపింగ్ యార్డు పొగతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ లో వినతి పత్రం

హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 2 ( విజన్ ఆంధ్ర)మడికొండ గ్రామ పరిధిలో కొనసాగుతున్న డంపింగ్ యార్డు కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యార్డు వద్ద తరచూ చెత్తను కాల్చడం వల్ల భారీగా పొగలు వెలువడుతూ గ్రామమంతా వ్యాపిస్తున్నాయి. ఈ విషపూరిత పొగల కారణంగా ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు శ్వాసకోశ సమస్యలు, కళ్ల మంటలు, దగ్గు, అలర్జీలు వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు నుంచి వచ్చే దుర్వాసనతో పాటు పొగలు రాత్రివేళల్లో మరింత ఎక్కువగా వ్యాపిస్తుండటంతో ప్రజలు నిద్రపోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు. పర్యావరణానికి మరియు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిన ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మడికొండ డంపింగ్ యార్డు బాధితులు ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పై ఐఏఎస్ గారిని కలిసి తమ సమస్యలను వివరించారు. సమస్య తీవ్రతను తెలియజేస్తూ వినతి పత్రం సమర్పించారు. డంపింగ్ యార్డులో చెత్తను కాల్చడాన్ని తక్షణమే నిలిపివేయాలని, శాస్త్రీయ విధానంలో చెత్త నిర్వహణ చేపట్టాలని కోరారు. అలాగే డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా తరలించేందుకు చర్యలు తీసుకోవాలని లేదా ఆధునిక సాంకేతిక పద్ధతులతో చెత్త శుద్ధి కేంద్రంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని



కాపాడే దిశగా వెంటనే అధికారులను ఆదేశించాలని కలెక్టర్ గారిని కోరారు. జిల్లా కలెక్టర్ సమస్యపై స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు మహిళలు, యువకులు, వృద్ధులు పాల్గొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల ఎర్రగట్టు స్వామి, తొట్ల రాజు, పొనగోటి వెంకట్ రావు, పెండ్లి కృష్ణమూర్తి,కొలిపాక ప్రకాష్, స్వామి, కనక స్వామి, బిల్ల రవీందర్, తక్కెళ్ళపల్లి నిఖిల్ రావు, దువ్వ విజయ్, పెద్ది సత్యనారాయణ, దువ్వ సాంబరాజు, చట్ల అజయ్, అఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో (మార్చి 02)గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతా యుతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు (నాలుగు మండలాలకు చెందిన 4వ బ్యాచ్) నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడుతూ,శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో గ్రహించి, శిక్షణలో నేర్చుకున్న అన్ని విషయాలు గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామానికి మంచి చేయాలన్న, గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా చట్టపరమైన నిబంధనల మేరకు అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎలా గుర్తించాలి, వాటిని ఎలా పరిష్కరించాలి, అందుబాటులో ఉన్న నిధులను ఎలా సక్రమంగా వినియోగించుకోవాలి వంటి అంశాలపై ఈ శిక్షణ ద్వారా స్పష్టత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యతని అన్నారు. నిధులను సక్రమంగా వినియోగించి, ప్రాధాన్యత ఆధారంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను మార్చి 31 లోగా పూర్తిచేయాలని కోరారు.



ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వేసవి కాలంలో నీటి సరఫరా సవ్యంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా పనిచేయాలని సర్పంచులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులకు సంబంధించిన మెటీరియల్‌తో కూడిన బ్యాగులను జిల్లా కలెక్టర్ సర్పంచులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు, డి.డబ్ల్యూ.ఓ లలిత కుమారి ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం, మార్చి 2 (విజన్ ఆంధ్ర)కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాల్గొన్నారు. నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. వేడుకల్లో కార్డినల్ పూల అంతోని, ఖమ్మం మతపీఠాధిపతి సగిలి ప్రకాష్ లను ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రైస్తవ మతానికి ప్రపంచవ్యాప్తంగా విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి చిన్న స్వతంత్ర దేశమైన వాటికన్ సిటీ క్రైస్తవ మతానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందన్నారు. ప్రపంచ కాథలిక్ విశ్వాసులను ఏకతాటిపైకి తెచ్చే కేంద్రంగా వాటికన్ నిలుస్తోందని, శాంతి, ప్రేమ, సేవా భావాలే క్రైస్తవ మత ప్రధాన సందేశమని వివరించారు. కరుణగిరి పుణ్యక్షేత్రం కూడా ఆ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతిబింబంగా జిల్లాలో విశ్వాసులను ఆకర్షిస్తోందని ఎంపీ అన్నారు. మన తెలుగు వ్యక్తి పూల అంతోనీకి కార్డినల్ గా అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. ఆయనను సత్కరించారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో..: ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మార్కెట్ చైర్మన్ హరినాథ బాబు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, కౌన్సిలర్లు ఏనుగు స్వర్ణ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు



జన్నారం, మార్చ్ 02 (విజన్ ఆంధ్ర) : వివేకానంద పాఠశాలలో విద్యార్థులు ముందస్తు హోలీ సంబ రాలను జరుపుకున్నారు. హోలీ పండగను పురస్క రించుకుని సోమవారం రోజున జన్నారం మండలం లోని కలమడుగు గ్రామంలో వున్న వివేకానంద ఆం గ్ల మధ్యమ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరా లు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు హోలీ పండగను ఎందుకు జరుపుకుంటారు అనే అంశం పైన నాటిక చూపెడుతూ, అందరిని అల రించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుతూ ఆనం దాల మధ్య పండుగను జరుపుకున్నారు. ఈ సం దర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్ మా ట్లాడుతూ హోలీ ఆడుకునే సమయంలో కెమికల్ తో చేసిన రంగులను వాడకుండా ప్రకృతి నుంచి వ చ్చే రంగులనే వాడాలని పిల్లలకు సూచించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఇన్చార్జి తిరుపతి, ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వికారాబాద్ అనంతగిరి హిల్స్‌లో ఘనంగా కాంగ్రెస్ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం

## జాక్ అధ్యక్షులు నరేష్ జాదవ్ కుటుంబ సభ్యులతో రాహుల్ గాంధీ




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 02, (విజన్ ఆంధ్ర) వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి హిల్స్ లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల కోసం నిర్వహించిన శిక్షణా శిబిరం ముగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్ గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిశారుపార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు మరియు రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై స్వల్పంగా చర్చించినట్లు తెలిపారు. శిక్షణా శిబిరం ద్వారా పార్టీ నాయకులకు సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాట విధానాలు, ఎన్నికల వ్యూహాలపై సమగ్ర అవగాహన కల్పించినట్లు నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలపరిచే దిశగా మార్గదర్శకాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాల వివిధ జిల్లాల డిసిసి అధ్యక్షులు, ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలు రక్షణ కవచం

## ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

## ఎసిపి వెంకటేష్

సంగెం మార్చి 2 విజన్ ఆంధ్ర గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలు రక్షణ కవచంలా పనిచేస్తాయని మామునూరు ఏసిపి వెంకటేష్ అన్నారు. సోమవారం మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలో స్థానిక సర్పంచ్ సదిరం చంద్రమౌళి ఆధ్వర్యంలో దాతల సహకారంతో 16 సీసీ కెమెరాలను ఏసిపి వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ నూతనంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు చేసిన కృషి అభినందనీయమన్నారు. గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలు రక్షణ కవచంల పనిచేస్తాయని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రధాన కుడళ్ళు, ఈదుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు ఉండడం వల్ల నేరస్తుల్లో భయం పెరిగి ప్రజలు భద్రత పట్ల భరోసా ఉంటుందన్నారు.



యువత, ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించేలా చూడాలని, హెల్మెట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించడంపై అవగాహన కల్పించాలని ప్రజాప్రతినిధులను కోరారు. ప్రజల మధ్య సత్సంబంధాలు ఉండాలని, గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తున్న లేదా ఏదైనా అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం పర్వతగిరి సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ గ్రామాల్లో నేరాలను నియంత్రించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం ఎస్సై వంశీకృష్ణ ప్రమాదాలు జరగకుండా ఏర్పాటుచేసిన పెట్రోలింగ్ కారును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రేడియం ఇమేజ్ కలిగిన పోలీస్ కార్ కాపాడుతుందని తెలిపారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణలోనూ, శాంతి భద్రత పరిరక్షణలోనూ సిసి కెమెరాలు పాత్ర ఎనలేనిదని అన్నారు. ప్రజల భద్రతలు సిసి కెమెరాలు పాత్రను గుర్తించి, వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. పబ్లిక్, ప్రైవేట్, స్థలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో చోరీలు, దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా నియంత్రించవచ్చునని అన్నారు. ఒకవేళ నేరం జరిగితే నేరం జరిగిన తీరును సీసీ కెమెరాలు రికార్డు చేయడం వలన, ఫుటేజీలు పరిశీలించి, వాటి ఆధారంగా కేసుల దర్యాప్తు చేపట్టడం, నేరస్థులను గుర్తించి ఆయా కేసులను ఛేదించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

